# బీఈడీ పరీక్షల్లో భారీగా మాస్ కాపింగ్

**బెస్తవారిపేటలో బీఈడీ పరీక్షల్లో ముగ్గురు విద్యార్థుల డిబార్**




**బేస్తవారిపేట, పెన్ పవర్ ఆగస్టు 20**

మొదటి సంవత్సరం బిఈడి మొదటి సెమ్ పరీక్షలు గత సోమవారం నుండి ప్రారంభమయ్యాయి. ఈ బీడీ పరీక్షల్లో రెండవ స్థానిక కందుల ఓబుల్ రెడ్డి కళాశాలలో మంగళవారం చిల్డ్రన్ డెవలప్ మెంట్ సబ్జెక్టు పరీక్షలు రాస్తున్న ముగ్గురు విద్యార్థులను ఒంగోలు ఆంధ్ర కేసరి యూనివర్సిటీ అధికారులు డిబారు చేశారు. బెస్తవారిపేట ప్రాంతంలో దాదాపు 8 బిఈడి కళాశాలలు ఉన్నాయి. ఈ కళాశాలలో స్థానిక విద్యార్థులకు అడ్మిషన్ ఇవ్వకుండా ఒరిస్సా, బీహార్ కు చెందిన విద్యార్థినీ విద్యార్థులు ఈ ప్రాంతంలో అడ్మిషన్ మాత్రమే పొంది పరీక్షలకు మాత్రమే ఇక్కడ వ్రాయించడం గత కొంతకాలంగా ఆనవాయితీగా వస్తుంది. పరీక్షలు సమయంలోనే ఇక్కడ బీఈడీ కళాశాలలో ఉన్నట్లు ఈ ప్రాంతాలవాసులకు గుర్తుకువస్తుంది. ఇక్కడ రాస్తున్న పరీక్షా సెంటర్ల లో విద్యార్థిని విద్యార్థులు భారీ ఎత్తున మాస్ కాపీలకు జరుగుతున్నట్లు జిల్లా అధికారులకు సమాచారం అందడంతో జిల్లా యూనివర్సిటీ అధికారులు స్థానిక ఓబుల్ రెడ్డి కళాశాలలో తనికెళ్ల నిర్వహించి ముగ్గురిని డిబారు చేశారు. జిల్లా యూనివర్సిటీ అధికారులు బేస్తవారిపేట పరీక్ష కేంద్రాలు జరుగుతున్న బిఈడి పరీక్షలపై ప్రత్యేక దృష్టి సారిస్తే మాస్కాపింగ్ నివారణకు అడ్డుకట్ట వేయొచ్చని విద్యార్థిని విద్యార్థులు కోరుతున్నారు.

పెన్ పవర్
ప్రకాశం
బాపట్ల । । నెల్లూరు




**చెలరేగిపోతున్న అక్రమ రేషన్ మాఫీయా**
**రేషన్ మాఫీయా అడ్డా యర్రగొండపాలెం**
**మిల్లంపల్లి టోల్ ప్లాజా**
**పలు దారుల్లో బ్లాక్ మార్కెట్‌కు**
**పుల్లల చెరువు మండలంలో రేషన్ దందా**
**కాసులు కురిపిస్తున్న చౌక బియ్యం**
**అధికారుల కనుసన్నలలో వ్యాపారం**

**పుల్లల చెరువు పెన్ పవర్ ఆగస్టు 20**

పుల్లల చెరువు మండలంలో రేషన్ బియ్యం పక్కదారి పడుతోంది. అధికారులు ఎన్ని చర్యలు తీసుకున్నా మాఫియాకు అడ్డూఅదుపూ లేకుండా పోతోంది. పట్టపగలే రేషన్ బియ్యం మండలం దాటిస్తున్నారు. అధికార పార్టీ నేతల అండదండలతోనే ఈ వ్యవహారం నడుస్తోందనే ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో దీనికి అడ్డుకట్ట వేసేందుకు పోలీసు, విజిలెన్స్, తూనికలు కొలతలు, పౌరసరఫరాలు, రవాణ శాఖల నుంచి ఒక్కో అధికారితో టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందం ఎంతవరకు అడ్డుకుంటుందో వేచి చూడాలి..!రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కూటమి ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్నా.. యర్రగొండపాలెం కేంద్రంగా వ్యాపారుల దందాకు అడ్డుకట్ట పడటం లేదు. పగలు, రాత్రి తేడా లేకుండా యథేచ్ఛగా బియ్యం రవాణా జరుగుతున్నా.. రెవెన్యూ అధికారులు చూసీచూడనట్లు వదిలేస్తున్నారన్న విమర్శలున్నాయి. విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఏడాదికోసారి దాడుల పేరుతో హడావుడి చేయడం మినహా.. బియ్యం పక్కదారి పట్టకుండా పకడ్బందీ చర్యలు చేపట్టడం లేదు. యర్రగొండపాలెం నుంచి రేషన్ బియ్యం అక్రమ రవాణా ద్వారా ప్రతి నెలా రూ.50 లక్షల వరకు వ్యాపారం జరుగుతోందనీ విశ్వశనీయ సమాచారం.పుల్లల చెరువు మండలంలోని 19 పంచాయతీల్లో రేషన్ డిపోల నుంచి వాహనాల ద్వారా ప్రతి గ్రామానికి బియ్యం సరఫరా చేస్తున్నారు. పేదల కోసం ప్రభుత్వం పంపిస్తున్న ఈ బియ్యం చాలా మంది తినడం లేదు. కేజీకి 15 రూపాయలు నుంచీ 18 రూపాయలు చొప్పున చెల్లించి వారి నుంచి వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. ఇలా కొనుగోలు చేసిన బియ్యాన్ని ఓ రహస్య ప్రదేశంలో నిల్వ చేసి మల్లపాలెం, రెంటపల్లి, మానేపల్లి, నాయుడు పాలెం,చాపమడుగు తదితర ప్రాంతాల్లోని ధాన్యం యర్రగొండపాలెం మిల్లంపల్లి టోల్ ప్లాజా దగ్గర ఉన్న రైస్ గూడాం, మిల్లులకు వ్యాన్లు ఆటోల్లో తరలిస్తున్నారు. కార్డుదారుల వద్ద రూ. 15కి కొనుగోలు చేసిన బియ్యాన్ని మిల్లు యజమానులకు 22 కి విక్రయిస్తున్నారు. బియ్యం వ్యాపారులకు గ్రామాల్లోని చిల్లర వ్యాపారులు సహకారం అందిస్తున్నారు. పుల్లల చెరువు మండలంలో రేషను బియ్యాన్ని కూటమి నాయకుల అండండలతో చౌకగా కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు తరలించి అధిక ధరలకు విక్రయిస్తున్నారు.అధికారులు దృష్టికి తీసుకువెళ్లగా.. దాడులు నిర్వహించి అక్రమార్కులపై కేసులు నమోదు చేస్తామన్నారు.

**నాలుగు అక్రమ ఇసుక ట్రాక్టర్లను**

# పట్టుకున్న పోలీసులు

**డ్రైవర్లు, యజమానులపై కేసుల నమోదు**

**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 20**

మండలంలో అనుమతులు లేకుండా అక్రమ ఇసుకను తరలిస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్ లను స్వాధీనం చేసుకుని సదరు ట్రాక్టర్ డ్రైవర్ మరియు యాజమానుల మీద కేసులను నమోదు చేయడం జరిగినదని స్థానిక ఎస్సై లక్ష్మణరావు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మణరావు మాట్లాడుతూ ఇలా పట్టుబడిన ట్రాక్టర్ లు మొదటి సారి అయితే వాటికి 10,000/- రూపాయలు జరిమానా విదించబడుతుందన్నారు. అలా కాకుండా పట్టుబడిన ట్రాక్టర్ పై ఇదివరకే కేసు ఉన్నట్లయితే 20,000/- రూపాయలు చాలానా గవర్నమెంట్ వారికి కట్టవలసి ఉంటుందని ఎస్సై తెలియచేశారు. అంతేకాకుండా ఇలా పట్టుబడిన ట్రాక్టర్ మీద రెండు కన్నా ఎక్కువ కేసులు ఉన్నట్టయితే వాటికి జరిమానాతో పాటు సదరు ట్రాక్టర్ ను కోర్టుకి పెట్టడం జరుగుతుందని ఎస్సై అన్నారు. కాబట్టి అనుమతులు లేకుండా ఎవ్వరూ ఇసుకను అక్రమ రవాణా చేయరాదని, అలా కాకుండా వాటికి వ్యతిరేకంగా వ్యవహరించి ఇసుకను తరలించినట్లయితే వారిపై జరిమానా విధించడంతో పాటు, చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగునని ఎస్సై లక్ష్మణరావు తెలియజేశారు.



**వెలిగొండ ప్రాజెక్ట్ పై మాట్లాడే**

# అర్హత జగన్‌కు లేదు

*- మంత్రి గొట్టిపాటి రవి కుమార్*



**అద్దంకి, పెన్ పవర్ ఆగస్టు 20**


వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు పునరావాసం గురించి మాట్లాడే కనీసం అర్హత కూడా వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి లేదని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మండిపడ్డారు. వెలుగొండ ప్రాజెక్టును అనార్థరైజ్డ్ ప్రాజెక్టుగా చూపించే ప్రయత్నం జగన్ మోహన్ రెడ్డి చేశారన్నారు. అయితే నాడు చంద్రబాబు నాయుడు, పార్టీ నేతలు అంతా ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి ఆథరైజ్డ్ ప్రాజెక్టుగా గెజిట్ నోటిఫికేషన్ ఇప్పించామని గుర్తు చేశారు. అధికారంలో ఉండి జగన్ రెడ్డి చేయాల్సిన పనిని తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉండి చేసిందని తెలిపారు . దీనికి జగన్ మోహన్ రెడ్డి నిజంగా సిగ్గుపడాలని విమర్శించారు. జగన్ మోహన్ రెడ్డికి స్వప్రయోజనాలు తప్ప, రాష్ట్ర ప్రయోజనాలు అవసరం లేదని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆరోపించారు. అప్పటి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో కలిసి కుమ్మక్కై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలను జగన్ మోహన్ రెడ్డి తాకట్టుపెట్టారని రవికుమార్ విమర్శించారు.

**–ఇసుక దోపిడీ మీద ఉన్న శ్రద్ధ ప్రాజెక్టుల నిర్వహణ మీద జగన్ రెడ్డికి లేదు...:** జగన్ మోహన్ రెడ్డికి ఇసుక దోపిడీ మీద ఉన్న శ్రద్ధ ప్రాజెక్టుల నిర్వహణ మీద లేదని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేటు కొట్టుకుపోతే అమర్చలేని అసమర్థుడు జగన్ అన్నారు.అలాంటి వ్యక్తి చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడుతారా? అని ప్రశ్నించారు. జగన్ మోహన్ రెడ్డి హయాంలోనే రాష్ట్రంలోని ప్రతీ ఒక్క సాగు నీటి ప్రాజెక్ట్ ను నిర్లక్ష్యానికి గురైందని పేర్కొన్నారు. సాగు నీటి ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలు అని అంటారు. అలాంటి వాటిని జగన్ రెడ్డి తన హయాంలో గాలికి వదిలేశాడని మంత్రి రవికుమార్ చెప్పారు. ఈ కారణం గానే ఏకంగా అన్నమయ్య ప్రాజెక్ట్ కొట్టుకుపోయిందని అన్నారు. రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలని, రాష్ట్ర ప్రజలకు మంచి చేయాలి అనే ఆలోచనలు జగన్ మోహన్ రెడ్డికి ఎలాగూ రావని, ఇలాంటి సమయంలో కనీసం కొద్ది రోజుల పాటు ఏం మాట్లాడకుండా ఉంటే జగన్ రెడ్డికి చాలా మంచిది అని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హితవు పలికారు.

# అసౌకర్యాలతో అల్లాడుతున్న అంగన్వాడి కేంద్రాలు


**పక్కా భవనాలకు నోచుకోని అంగన్వాడి కేంద్రాలు**
**చాలీచాలని ఇరుకు అద్దె భవనాలలో**
**అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ**
**అరకొర సౌకర్యాలు మధ్య నిర్వహణ**
**ప్రహరీ గోడలు ,మరుగుదొడ్లు లేని పక్కా భవనాలు**
**ఇబ్బందులు పడుతున్న చిన్నారులు, కార్యకర్తలు ఆయాలు**

**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 20**




కొమరోలు మండలంలోని అంగన్వాడీలు అరకొర సౌకర్యాలతో అల్లాడుతున్నాయి .దీనితో చిన్నారులు, అంగన్వాడీ కేంద్రాల టీచర్లు ,ఆయాలు, తీవ్ర ఇబ్బందులకు ఆందోళనకు గురవుతున్నారు మండల కేంద్రమైన కొమరోలు పట్టణంలో ఏడు అంగన్వాడి కేంద్రాలు పనిచేస్తున్నాయి .వాటిల్లో నాలుగు కేంద్రాలకు పక్కా భవనాలు ఉండగా, మిగిలిన మూడు కేంద్రాలు చాలీచాలని ఇరుకు గదులు గల అద్దె గృహాలలో నిర్వహిస్తున్నారు, కొమరోలు లోని 1,3,4,7 నెంబర్లు గల అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు ఉన్నాయి.అయితే 7వ నంబరు అంగన్వాడీ కేంద్రానికి మినహాయించి మిగిలిన మూడు అంగన్వాడి కేంద్రాల భవనాలకు ప్రహరీ గోడలు లేవు .దీనితో పశువులు, జంతువులు యదేచ్ఛగా అంగన్వాడి కేంద్రాల పరిసర ప్రాంతాలకు చేరుకొని మలమూత్రాలతో అపరిశుభ్రం చేస్తున్నాయి. అంతేకాక అంగన్వాడి కేంద్రాల చుట్టూ చిల్ల చెట్లు విపరీతంగా పెరిగి ఉండడంతో విష కీటకాలు సంచరిస్తాయని భయంతో అంగన్వాడీ టీచర్లు ,ఆయాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు .ఇక పక్కా భవనాలు గల అంగన్వాడీ కేంద్రాలలో మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడంతో చిన్నారులను ఆరు బయట గల ముళ్లపొదలవైపు పంపించవలసి వస్తున్నది. నాలుగో నెంబరు అంగన్వాడీ కేంద్రంలో భూమి కుంగి పోవడంతో గతంలో నేలపై పరిచిన టైల్స్ దెబ్బతిని గుంతలు ఏర్పడ్డాయి .వాటిల్లో నుంచి ఎలుకలు ,తదితర కీటకాలు అంగన్వాడి కేంద్రాల్లోనికి వచ్చే ప్రమాదం ఉన్నదని నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు .ఇక అద్దె గృహాలలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాలలో సరైన సౌకర్యాలు లేక నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ప్రైవేటు భవనాలలో నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాలకు తగిన విధంగా అద్దెలు చెల్లించకపోవడంతో నిర్వాహకులు చాలీచాలని ఇరుకు గదులు అద్దె గృహాలలో నిర్వహిస్తున్నారు. దీనితో చిన్నారులు ,గర్భవతులు, బాలింతలు అసౌకర్యానికి గురవుతున్నారు. దశాబ్దాల తరబడి అంగన్వాడి





కేంద్రాలు అసౌకర్యాలతో అల్లాడుతున్నప్పటికీ అంగన్వాడి కేంద్రాలలో సౌకర్యాల మెరుగుదలకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల చిన్నారుల తల్లిదండ్రులు, గర్భవతులు, బాలింతలు ఆందోళన నిరసన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .కావున పక్కా భవనాలు లేని అంగన్వాడీ కేంద్రాలకు అన్ని సౌకర్యాలతో పక్కా భవనాలు నిర్మించాలని ,అద్దె గృహాలలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాలకు అద్దెలు పెంచి, సౌకర్యాలు గల అధ్యభవనాలను కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

# వయ్యారిభామతో అత్యంత ప్రమాదకరం

## నిర్లక్ష్యం వహిస్తే ప్రజా ఆరోగ్యంపై తీవ్ర ప్రభావమే

## అవగాహన కల్పించిన శాస్త్రవేత్త డా ప్రసాద్ బాబు



గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 20



వయ్యారిభామ కలుపు మొక్క అత్యంత ప్రమాదకరమైనదని, ఇది;ఉన్న భూముల్లో నత్రజని స్థిరీకరణ తగ్గి పంటల దిగుబడి క్రమంగా తగ్గిపోతుందన్నారు. అంతేకాకుండా వయ్యారిభామ మొక్క పంటలపైనే కాకుండా మనుషుల ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని, మనుషులకు ఊపిరితిత్తులు, చర్మవ్యాధులు సోకుతాయని, ఇండ్ల పెరడు, ఆటస్థలాల్లో ఈ మొక్కలు విపరీతంగా ఉండడంతో చిన్నపిల్లలు సైతం ఈ వ్యాధుల బారినపడతారని కృషి విజ్ఞాన కేంద్రం, కందుకూరు సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్ డా: జి.ప్రసాద్ బాబు అన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం నూతన దత్తత గ్రామం దారకానిపాడులో రైతులతో వయ్యారిబామ కలుపు నివారణపై అవగాహన మరియు పంటలపై బృంద చర్చ కార్యక్రమం మంగళవారం జరిగినది. దారకానిపాడులో రైతు సేవ కేంద్రం నందు కేవీకే శాస్త్రవేత్త డా:జి.ప్రసాద్ బాబు వయ్యారిబామ కలుపు నివారణపై అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా శాస్త్రవేత్త ప్రసాద్ బాబు మాట్లాడుతూ 1950 దశకంలో భారత దేశం ఉత్తర అమెరికా దేశంనుండి గోదుమలు దిగుమతి చేసుకునే సమయంలో ఈ కలుపు మన దేశంలోకి ప్రవేశించి దేశమంతటా విస్తరించిందని దీని ద్వారా వివిద పంటలలో వైరస్ తెగుళ్లు కలుగజేసే వాహక పురుగులకు ఇది ఆశ్రయంగా వుందని, దీని ద్వారా మొక్కలకే కాక మనుషులలో ఆయాసం, ఉబ్బసం, బ్రాంకైటిస్, చర్మంలో దురదలు, దద్దుర్లు వస్తాయని కనుక దీనిని సామూహికంగా నివారించాలని తెలిపారు. ఈ కలుపు మొక్క నివారణకు పూతకు రాకముందే పెరికి కుప్పగా వేసి తగులబెట్టాలన్నారు. అలాగే దీని నివారణకు మెట్రిబూజిన్ లేదా 2,4, డి.సోడియం సాల్ట్ లేదా పారాక్వాట్ వంటి కలుపు మదులను పిచికారిచేసి నివారించవచ్చని తెలిపారు. బంజరు బూముల్లో సామూహికంగా అందరూ కాలసి మొక్కలను పీకి తగులబెట్టాలని తెలిపారు. అలాగే రైతులు పండిస్తున్న వరి, పత్తి పంటలలో అవలంబిస్తున్న విధానాలు, లోపాలు మరియు సమస్యలపై నిర్ధిష్ట బృంద చర్చలు నిర్వహించారు. రాబోవు సీజన్ లో కెవికే ద్వారా చేపట్టబోయే ప్రదర్శన క్షేత్రాలకు రైతులను ఎంపిక చేసుకోవడం జరిగింది. వరిలో నేరుగా విత్తే సాలువరి పద్దతిని పాటించడం ద్వారా నారు పెంచే అవసరం లేకుండా వరి పండించుకోవచ్చని తద్వారా కూలీలు మరియు నారు నాటే ఖర్చు తగ్గిచ్చుకోవచ్చని తెలిపారు. వరి విత్తెముందు కిలో విత్తనానికి 2 గ్రాములు కార్బన్డజిమ్ మందుతో కలిపి విత్తనశుద్ధి చేసుకోవాలని తెలిపారు. 20లీటర్ల నీటిలో 500 మి.లి. అజోస్పైరెల్లం, పి.ఎస్.బి., కె.ఎస్.బి. వంటి జీవన ఎరువులను కలిపి నారును అందులో అరగంట నానబెట్టి నాట్లు వేసుకుంటే దిగుబడులు పెరుగుతాయని సూచించారు.

5 సెంట్ల నారుమడి ఏకరాకు సరిపోతుందని ఇందులో 200 కిలోల చివికిన పేడ ఎరువు, 4.5 కిలోల యూరియా, 6.5 కిలోల సింగిల్ సూపర్ పాస్పేట్, 1.5 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను వేసుకోవాలని తెలిపారు. 14 రోజుల తర్వాత ఇంకో 5 కిలోల యూరియా వేసుకోవాలని తెలిపారు. అలాగే పత్తి వేసే రైతులు లోతుదుక్కులు చేసుకోవడం ద్వారా భూమిలో నిద్రావస్తాలో వున్న గులాబీ రంగు పురుగు కోశస్థ దశలు, కలుపు విత్తనాలు, హానికర శిలీంద్ర బీజాలు ఎండవేడికి చనిపోతాయని తెలిపారు. అనంతరం పొలాల్లో వున్న వయ్యారిభామ కలుపు మొక్కలను సామూహికంగా రైతులతో కలసి పీకి తెగులబెట్టడం జరిగిందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయంలో వరి, పత్తి పంటలలో పోషకాల యాజమాన్యం మరియు చీడపీడల నివారణపై ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రేవతి రైతులలో అవగాహన కల్పించారు. అలాగే వివిద పంటలలో రైతులు అడిగిన సందేహాలకు మరియు అడిగిన ప్రశ్నలకు శాస్త్రవేత్తలు సలహాలు సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమలో శాస్త్రవేత్తలు డా. వెంకటేష్, డా. జ్యోతి, డా.నిహారిక, మాయాంక్, రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు హరికృష్ణ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రేవతి, రైతులు, రైతు మహిళలు పాల్గొన్నారు.

## సాడ్స్ఆధ్వర్యంలో 'మీకు తెలుసా" అనే కార్యక్రమాన్ని నిర్వహించారు





కావలి పెన్ పవర్ ఆగస్టు 20

రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ వారి ఆదేశాల వరకు మంగళవారం కావలి జడ్పీ హైస్కూల్ నందు మీకు తెలుసా అనే కార్యక్రమాన్ని సాడ్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం హెచ్ఐవి మరియు ఎయిడ్స్ ఎందుకు వస్తుంది వచ్చిన వ్యాధిని ఎలా నివారించాలి అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. అలాగే విద్యార్థుల సందేహాలకు సమాధానాలు కూడా అందించడం జరిగింది. ఊహలు ఊహ కాణాలు తీసేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ మేనేజర్ జె.రూత్ బినోమి జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముసునూరు జడ్పీ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్‌ను అభినందించిన శాసనసభ్యులు కావ్య



కావలి పెన్ పవర్ ఆగస్టు 20

ఇటీవల పాఠశాలలో జరిగిన విద్యా కమిటీ ఎన్నికల్లో కావలి ముసు నూరు జడ్పీ పాఠశాల విద్యా కమిటీ ఎన్నికల్లో జలదంకి వెంకటయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డిని మర్యాదగాపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే కాలక్షణారెడ్డి జడ్పీ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం విద్యా కమిటీ చైర్మన్ మాట్లాడుతూ, కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి సహకారంతో ముసునూరు జడ్పీ హెచ్ పాఠశాల అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టుపోయిన బ్రహ్మానందం ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి మంద శ్రీనివాసులు పట్టణ ప్రధాన కార్యదర్శి మంద కిరణ్ కుమార్ తెలుగుదేశం పార్టీ మరియు జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కావ్యాని కలిసిన రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్

కావలి పెన్ పవర్ ఆగస్టు 20

కావలి పట్టణ గ్రామీణ ప్రాంత సర్కిల్ ఇన్స్పెక్టర్గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాజేశ్వరరావు మంగళవారం కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పూల మొక్కను అందజేశారు. అనంతరం శాసనసభ్యులు కావ్య మాట్లాడుతూ, కావలి గ్రామీణ ప్రాంతాల్లో సమస్య ఆత్మక ప్రాంతాలను గుర్తించి గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడ కూడా అసాంఘిక కార్యకలాపాలకు తావివ్వకుండా శాంతి భద్రతలను కాపాడాలని తెలిపారు.



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### వైద్యాధికారి లక్ష్మీ నరసింహా స్వామీ



పుల్లల చెరువు పెన్ పవర్ ఆగస్టు 20



వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పుల్లల చెరువు వైద్యాధికారి లక్ష్మీ నరసింహా స్వామీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న వర్షాలతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిసర ప్రాంతాలలో నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలని, లేదంటే నీటిలో దోమలు వృద్ధి చెందే ప్రమాదం ఉందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు.డయేరియా, డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు ఎక్కువగా వస్తాయన్నారు. కావున ప్రజలు కాచిచల్లార్చిన నీరు తాగి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నీటి ద్వారా వచ్చే వ్యాధులను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు అధికంగా వచ్చే ప్రమాదం ఉన్నందున రద్దీగా ఉండే ప్రదేశాలకు వెళ్లొద్దన్నారు. ఫంగల్ ఇన్ఫెక్షన్ల నివారణ కోసం కాచివడబోసిన నీటినే తాగాలన్నారు. దోమలు దరిచేరకుండా దోమ నిరోధకాలు, దోమ తెరలు వాడాలని తెలిపారు, చిన్నపాటి జ్వరం వచ్చినా ఆసుప్రతికి వచ్చి వెద్యులను సంప్రదించాలని కోరారు.పీహెచ్ సీలో సీజనల్ వ్యాధులకు మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలకు సీజనల్ వ్యాధులపట్ల అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. చిన్నపిల్లల పట్ల జాగ్రత్త అవసరమన్నారు.డయేరియా, డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులకు పిహెచ్ సీలో ఉచితంగా రక్త పరీక్షలు చేయించుకోవాలనీ, బయట పోయి డబ్బులు ఖర్చు చేసుకోవద్దని ఆయన అన్నారు.సీజనల్ వ్యాదులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు.

## విలేకరి వైద్య ఖర్చులకు అన్నం ఆర్థిక సహాయం

పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల ఆగస్ట్ 21



రాజకీయాలలో తనకంటూ ప్రత్యేక స్థానం ఏర్ప చుకున్న మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ఆపదలలో ఉన్న వారికి సహాయం అందిస్తూ కంటికి కనిపించని దేవుడుల నిలుస్తున్నారు.నిత్యం అతని దృష్టికి వచ్చిన ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకొని పేదవారి సమస్యలను పరిష్కరిస్తూ పేదవారి గుండెలలో ఉంటున్నారు. అన్నం అనే ఇంటి పేరుతో ఉన్న ఆయన నిత్యం కష్టాలలో ఉన్న పేదల కళ్ళల్లో ఆనందం చూస్తూ ముందుకు నడుస్తున్నారు. పేద ప్రజలకు ధైర్యంగా నిలబడే అన్నం సతీష్ ప్రభాకర్ విలేకరులకు కూడా ఎంతో తోడుగా నిలుస్తున్నారు. ఆయన మొదటి నుంచి కూడా మీడియా మిత్రులకు మీడియాకు ఎంతో విలువిస్తూ అన్ని విధాల తోడుగా నిలిచిన అన్నం సతీష్ ప్రభాకర్ ఓ దినపత్రిక విలేఖరికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సమస్య ఉండడంతో విషయం తెలుసుకున్న ఆయన తక్షణమే ప్రజాశక్తి విలేఖరి శుభానికి 5వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. గతంలో కూడా ఇరువురు మీడియా మిత్రులకు అనేక రోడ్డు ప్రమాదాలు కానివ్వండి అనేక సమస్యలు కానివ్వండి ఉంటే తక్షణమే తెలుసుకున్న ఆయన వారికి అండగా నిలిచి ధైర్యాన్ని నింపారు. సంపాదించుకున్న రూపాయిని పక్క వారికి ఇవ్వాలంటేనే 100 రకాలుగా ఆలోచించే జనాలున్న ఈ రోజులలో పేదవారికి సమస్య ఉంది అంటే తక్షణమే స్పందించి వారికి ఏదో ఒక విధంగా సహాయం అందిస్తూ కంటికి కనిపించని దేవుడిగా నిలుస్తున్న వ్యక్తి అన్నం సతీష్ ప్రభాకర్ అని చెప్పవచ్చు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### పొదిలి ప్రభుత్వ వైద్యాధికారి శరత్ చంద్ర





పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 20

ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పొదిలి ప్రభుత్వ వైద్యాధికారి శరత్ చంద్ర చెప్పారు పొదిలి పట్టణంలోని నేత పాలెం లో ప్రజలు తీవ్ర జ్వరాలతో ఇబ్బందులు పడుతుండటంతో మంగళవారం నాడు అక్కడ ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా శరత్ చంద్ర మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యపరంగా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు నేత పాలెం లో సీజనల్ వ్యాధులు ప్రభలుతున్నాయని, అందువల్ల ప్రత్యేకంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి రోగులకు వైద్య సేవలు అందిస్తున్నామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది సుప్రజ, ఎల్ టి పరశు రామ్, ఏఎన్ఎంలు విజయ రాణి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి

### -ఎంపీపీ వెంకట లలిత కుమారి





భట్టిప్రోలు పెన్ పవర్ ఆగస్టు 20

ప్రస్తుతం విజృంభిస్తున్న సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి జాగ్రత్తలు పాటించే విధంగా చర్యలు చేపట్టాలని మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు దావూరి వెంకట లలిత కుమారి అన్నారు. మంగళవారం మండలంలోని వెల్లటూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎండిఎస్ సమావేశం ఎంపీపీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటి పరిసరాలు పరి శుభ్రంగా లేకపోతే దోమలు విజృంభిస్తాయని, దోమల ద్వారా అనేక వ్యాధులు ప్రబలుతాయన్నారు. గత పది సంవత్సరాల నుండి ఏ ప్రాంతంలో కూడా దోమతెరలు కనిపించడం లేదని, ఫ్యానులు,మస్కిటో కాయిల్స్ వంటివి అంత ఉపయోగకరంగా ఉండమని,దోమల నివారణకు పటిష్టమైన చర్య దోమతెరవాడటమేనని ఆమె పేర్కొన్నారు. ఆశా వర్కర్లు సిబ్బంది వారి వారికి సంబంధించిన ఏరియాలలో ప్రజలను చైతన్యవంతులు చేయాలని ఆమె సూచించారు.సీజనల్ వ్యాధులు అధికంగా వ్యాపించే ప్రమాదం ఉన్నందున ఆశా కార్యకర్తలు,ఆరోగ్య కార్యకర్తలు మరియు ఎమ్మెల్ హెచ్పీలు,సూపర్వైజర్లు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు.ముందుగా పశ్చిమ బెంగాల్లోని కలకత్తాలో డాక్టర్ పై జరిగిన అత్యాచార సంఘటనకు నిరసనగా సమావేశం రెండు నిమిషాలు మౌనం పాటించింది. అనంతరం కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైద్యశాల డాక్టర్ చావలి రామలక్ష్మి, వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ మౌమితను హత్య చేసిన నీచ కీచకులను వెంటనే ఉరి తీయాలి -ఎస్.ఎఫ్.ఐ డిమాండ్




గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 20




కలకత్తాలోని ఆర్ జి కార్, వైద్య కళాశాల జూనియర్ డాక్టర్ మౌమితను అత్యాచారం చేసి అత్యంత పాశవికంగా హత్య చేసిన నీచ కీచక దోషులను కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ గుడ్లూరు మండల నాయకురాలు జీ.జీవనజ్యోతి, డీ.శ్రీజ డిమాండ్ చేశారు. మంగళవారం గుడ్లూరు హైస్కూల్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దోషులను శిక్షించాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్ లో మానవహారంగా ఏర్పడి, దోషులను వెంటనే శిక్షించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అత్యంత దారుణంగా, గ్యాంగ్ రేప్ చేసి, హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దోషులను వెంటనే ఉరితీయాలని డిమాండ్ చేశారు. దేశంలో జనాభాలో సగభాగంగా ఉన్న మహిళలకు, పాలకవర్గాలు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని, మహిళలకు రక్షణ కల్పించలేని పరిస్థితులలో ప్రభుత్వాలు ఉన్నాయని ఆయన విమర్శించారు. గతంలో నిర్భయ, దిశ అనేక రకాల ఘటనలు జరిగిన తగు న్యాయం జరగలేదని, ఆరు నెలల పసిపాపల నుండి 60 ఏళ్ల ముసలమ్మల వరకు అత్యంత దారుణంగా రేపులు, మానభంగాలు జరుగుతా ఉన్నా కూడా వాళ్లకి రక్షణ కల్పించలేని స్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు పెద్ద ఎత్తున ఐక్యంగా ఉద్యమించాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం, బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని డాక్టర్ పై అత్యాచారం జరిపి హత్య చేసిన గ్యాంగ్ రేపిస్టులను, కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులతో పాటు టీ.వరాలు, జే.ప్రియాంక, కందుల భాగ్యలక్ష్మి, పి.రామ్ చరణ్, మహేష్, కిరణ్, నరేంద్ర, ర్యాలీకి నాయకత్వం వహించారు. వీరికి మద్దతుగా సీపీఎం నాయకులు మద్దిశెట్టి జాలయ్య, దామా కృష్ణయ్య, పాలకీర్తి నాగేశ్వరరావు మరియు గద్దగుంట రామకృష్ణ తదితరులు సంఘీభావం తెలిపారు.

# హోం మంత్రి అనితను కలిసిన పల్లం సరోజిని



పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల ఆగస్టు 20

రాష్ట్ర హోంమంత్రి అనితను టిడిపి బాపట్ల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పల్లం సరోజిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఏపీ సచివాలయ భవనంలో మంత్రిని సరోజిని కలిసి పలు విషయాలపై చర్చించారు.

# డిగ్రీ రెండవ దశ ఆన్ లైన్ ప్రవేశాలు ఆగస్ట్ 22 నుండి ప్రారంభం

**కళాశాలలో చేరే ప్రతి విద్యార్థికి *2000* రూపాయల ఫీజు ఉచితం**




కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 20

ఏపీ ఉన్నత విద్యా మండలి ఆదేశాల మేరకు. ఈనెల 22వ తేదీ నుండి డిగ్రీ రెండో దశ ఆన్లైన్ అడ్మిషన్లు మొదలవుతాయని టీ.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ స్వయం ప్రతిపత్తి కళాశాల ప్రిన్సిపాల్, డా. యం. రవి కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.కళాశాలలో చేరాలనుకున్న విద్యార్థులు ఈనెల 22 నుండి 24వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆయన కోరారు. అలాగే 23వ తేదీ నుండి 25 వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఓపెన్ అవుతాయి. 29వ తేదీన రెండవ దశ సీట్ల కేటాయింపు జరుగుతుందని, సెప్టెంబర్ మూడవ తేదీ లోపు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ కోరారు. బీ ఏ, బీఎస్సీ, బీకాం కోర్సుల్లో ఖాళీలు కలవని తెలిపారు.అలాగే మొదటి సంవత్సరం ప్రవేశం పొందే పేద విద్యార్థులు వారి చదువు ఆటంకం లేకుండా కొనసాగించేందుకు వారు కట్టే ఫీజులో రెండు వేల రూపాయల వరకు రాయితీ ఇస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఈ రాయితీ సొమ్మును కళాశాల అధ్యాపకులు, ప్రిన్సిపాల్, ఇతర సిబ్బంది భరిస్తారని తెలిపారు.

# ఎస్ఐకి తెలుగు యువత అధ్యక్షుడు వెంగళ భరత్ సన్మానం





వేటపాలెం,పెన్ పవర్,ఆగస్టు 20

వేటపాలెం మండల తెలుగు యువత అధ్యక్షుడు వెంగళ భరత్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఐ మీసాల వెంకటేశ్వర్లను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఇటీవల వేటపాలెం నూతన ఎస్ఐగా మీసాల వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తెలుగు యువత అధ్యక్షుడు వెంగళ భరత్ మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా కృషి చేయాలని కోరారు. పోలీసు సిబ్బందికి పార్టీ నాయకుల సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శాంతి భద్రతలు కాపాడడంలో తన వంతు కృషి చేస్తానని అన్నారు. ప్రజల, నాయకుల సహకారంతో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూస్తానని చెప్పారు. ప్రజలు, నాయకులు తనకు సహ కారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పేరు చెట్ల శ్రీహరి మాచర్ల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణపట్నం పోర్ట్‌లో ప్రకాశం విద్యార్థులు







కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 20

ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ ఇ.ఇ.ఇ. ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విద్యార్థులకు అరుదైన అవకాశం లభించిందని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. క్రిష్ణపట్నం పోర్టు సందర్శనతో పాటు అధికారులు తమ విద్యార్థిని విద్యార్థులకు ఓడల రాకపోకలు, లోడింగ్ అన్ లోడింగ్ వివరాలను సమావేశపు హాలులో వీడియోల ద్వారా బోధించారని అధ్యాపకులు ఏడుకొండలు, ఆరిఫ్, గురుశేషు, నౌషానిలు హర్ష వ్యక్తం చేశారు. ఈ సందర్శనలో భాగస్వాములైన డిప్లమో రెండవ సంవత్సర ఈఈఈ విద్యార్థులకు 100 శాతం అదానీ గ్రూపులో ఉద్యోగాలు సాధిస్తారని రామయ్య విశ్వాసం వ్యక్తం చేశారు. విద్యార్థినీ విద్యార్థులు కూడా అధికారులతో సమన్వయమైన తీరు ఆసక్తికరంగా ఉందని అధ్యాపకులు వెల్లడించారు. ఈ సందర్భంగా సందర్శనలో విద్యార్థుల స్పందనను ప్రశంసిస్తూ సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. విద్యార్థులు వెళ్లిన సమయంలో పోర్టుకు ఓడ రావడం తమ అదృష్టమని విద్యార్థులు హర్షాతి రేకం వ్యక్తం చేశారు. కాలేజీ అకడమీక్ ఇంన్ చార్జ్ ఎస్.ఎన్ మీరావలి ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. పోర్ట్ అధికారులు తమ పట్ల చూపిన ఆదరణకు అధ్యాపకులు విద్యార్థులు శాలువాతో సత్కరించారు.



# గాలికుంటు నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలి -సర్పంచ్ ఆవుల మాధవరావు







54,55

కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 20

కోవూరు పశు వైద్య కేంద్రంలో గాలి కుంటు నివారణ టీకాల కార్యక్రమం ను కోవూరు గ్రామ సర్పంచ్ ఆవుల. మాధవరావు ప్రారంభించారు. మంగళవారం మండలంలోని కోవూరు గ్రామంలో గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ కోవూరు గ్రామ పశు పోషకులు అందరూ ఈ ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని మేలైన యాజమాన్య పద్ధతులతో పాల దిగుబడి పెంపొందించుకొని రైతులు ఆర్థికంగా లాభపడాలని కోరారు. కోవూరు పశు వైద్యులు డాక్టర్. యస్. సుధాకర్ మాట్లాడుతూ గాలి కుంటు వ్యాధి అప్తా వైరస్ వల్ల పికర్నో విరిడే అనే వెరియంట్ వలన వస్తుంది అని అంటు వ్యాధి గాలి ద్వారా వ్యాప్తి చెందుతుంది అన్నారు. కావున కోవూరు పశు వైద్య కేంద్రం పరిధిలో ఉన్న పది పంచాయతీ లలో ఈనెల ఆగస్టు 20వ తేది నుండి సెప్టెంబర్ 12వ తేది వరకు కోవూరు, పందలపాడు, జిల్లలముడి, కొండికందుకూరు, నరిశెట్టివారిపాలెం, పలుకూరు, విక్కిరాలపేట, బలిజపాలెం, కమ్మవారిపాలెం, మరియు జి. మేకపాడు గ్రామాలలో రైతు సేవా కేంద్రం లో ఉన్న పశు వైద్య సహాయకులు ప్రతి ఇంటికి లో ఉన్న గేదలు తెల్ల పశువులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న టీకాలు ప్రతి రైతు తప్పనిసరిగా వేయించుకోవాలని తెలియజేసారు. గాలి కుంటు వ్యాధి సోకితే జ్వరం, రావటం నోటిలో కాళ్ళ మధ్యలో పుండ్లు రావటం, చూడి గేదలు అబోర్షన్స్ అవటం, దూడలు చ నిపోవటం పాల దిగుబడి పూర్తిగా తగ్గిపోతుంది అన్నారు. కాబట్టి రైతులు తీవ్రంగా నష్టపోతారు కావున అందరూ తప్పనిసరిగా టీకాలు వేయించుకువాలి ఈకార్యక్రమం లో నాదెళ్ల రమణయ్య, జిల్లలముడి రవికుమార్ ,కోవూరు గోపాలక్రిష్ణ మూర్తి, పశు పోషకులు కోవూరు పశు వైద్య కేంద్రం సహాయకులు జి. విజయ్ సాగర్, రైతు సేవా కేంద్రం సహాయకులు, వి. వేణు, ఎన్. లోకేష్ కుమార్, పి. జయ సుహాస్ పాల్గొన్నారు.

# గుడ్లూరు హైస్కూలును సందర్శించిన ఉప విద్యాశాఖాధికారి పీ.రఘురామయ్య



గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 20

మండల కేంద్రమైన గుడ్లూరులో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కందుకూరు ఉప విద్యాశాఖాధికారి పీ.రఘురామయ్య మంగళవారం సందర్శించారు. పాఠశాలలో గల తరగతి గదులను, ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం స్టాఫ్ మీటింగ్ నిర్వహించి ఈ విద్యాసంవత్సరంలో నిర్వహించవలసిన పలు అంశాలపై వారితో చర్చించారు. పదవ తరగతి ఉత్తీర్ణత శాతం పెంపు విషయమై పలు సూచనలు చేసి, వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయ సిబ్బందికి తెలియజేశారు. పాఠ్యప్రణాళికలు, డైరీలు సిద్ధంగా ఉంచుకోవలసినదిగా కోరినారు. తరగతి గదుల కొరత విషయమై అదనపు తరగతి గదులను త్వరగా పూర్తి చేయించాలని మరియు ఇంటర్ తరగతులు బోధించు అధ్యాపకుల నియామకము గురించి ప్రధానోపాధ్యాయులు పీ.వీ.రామమోహన్ ఉప విద్యాశాఖాధికారి రఘురామయ్య తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పాటశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కావ్య



కావలి పెన్ పవర్ ఆగస్టు 20

కావలి పట్టణంలోని 32 వ వార్డులో శ్రీ కనకదుర్గమ్మ వారి దేవస్థానంలో జరుగు దసరా ఉత్సవాలకు సంబంధించిన గోడ పత్రికను కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మంగళవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ సభ్యులు మాట్లాడుతూ, అక్టోబర్ 3వ తేదీ నుండి అక్టోబర్ 12 వరకు పది రోజులపాటు దసరా ఉత్సవాలు నిర్వహిస్తారని తెలిపారు. ప్రతిరోజు ప్రత్యేక అలంకరణలో అమ్మవారి దర్శనం ఉంటుందని తెలిపారు. భక్తులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు ,పల్లపు మోహన్, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# 16వ రోజుకు చేరిన శ్రావణ మాస పూజలు



భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 20

శ్రావణమాసం పర్వదినం సందర్భంగా 16వ రోజైన మంగళవారం పారాయణ కార్యక్రమం మానేపల్లి సాంబశివరావు-ధర్మపత్ని వెంకటలక్ష్మి ల కుమారుడు శ్రీనివాస్-ధర్మపత్ని వెంకట హృదయ ధనలక్ష్మి ల గృహములో భక్తిశ్రద్ధలతో జరిగిందని శుక్రవారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు బూర్లె అరుణకుమారి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీ చక్రమే అమ్మని శ్రీ చక్ర నిలయమంటారన్నారు. కంచి కామాక్షమ్మ తామస గుణముతో కాళికా రూపంగా ఆ రాజ్యంలో బలి కోరేదని, అది పాండ్య దేశపు రాజ్యం పరిపాలించే రాజుకి చాలా బాధ కలిగిందన్నారు. అమ్మ ఏరోజుకారోజు ఎంతమందినో బలి కోరుతుందని, ఏం చేయాలో తెలియక ఆసమయంలో ఆదిశంకరులు దేశ పర్యటన చేస్తూ ఆ రాజ్యానికి వచ్చి రాజును కలిశారు,ఈ రాత్రి ఇక్కడే ఉంటానని శంకరులుఅనగా,అలా అయితే మా అంతపురంలో మీకు నివాసం ఏర్పాటు చేస్తామన్నారు రాజు. సన్యాసి ఇక్కడ నిద్రించకూడదు నేను అమ్మవారి ఆలయంలో నిద్రిస్తాను అన్నారు. రాజు భయపడ్డాడు. కానీ ఆలయంలో ధ్యానములో నిమగ్నమై ఉన్నాడు ఆదిశంకరులు. అమ్మ అర్ధరాత్రి తన గర్భాలయం నుంచి బయటకు వచ్చి, ఆదిశంకరుని చూసింది. శంకరుని తేజస్సు ఆదిశంకరాచార్యుల ప్రవేశించి అపురూపమైన తేజస్సు కలిగిందన్నారు. అమ్మకి ఆదిశంకరు ల కు సంభాషణ జరిగింది.అనంతరం ఇరువురు పాచికల ఆట ఆడుతారన్నారు. అమ్మని పొగిడి కీర్తించి శ్రీ చక్రంలో నిలయమయ్యేలాగా చేసి,అమ్మని బయటికి రాకుండా భక్తుల్ని సంహరించకుండా చేసిన మహనీయుడు ఆదిశంకరాచార్యుల ని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాటూరు గృహలక్ష్మి, హేమలత,బూర్లె ధనలక్ష్మి,స్వరూప రాణి,హేమ పద్మ, పాలకుర్తి నిర్మల, మద్దుల నళిని, తూనుగుంట్ల కన్యాకుమారి,శ్రీవాణి, బొమ్మిశెట్టి వాణి మరియు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# జ్వరాల వ్యాప్తి నివారణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

## మెడికల్ ఆఫీసర్ మారుతీరావు -గ్రామాల్లో అవగాహన కల్పించాలని పిలుపు







**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 20**

జ్వరాల వ్యాప్తి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, దీనిపై ముఖ్యంగా గ్రామాల్లో, కాలనీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆరోగ్య సిబ్బందికి స్థానిక మెడికల్ ఆఫీసర్ పీ.మారుతీరావు సూచించారు. స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నందు ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా సిబ్బందితో సమావేశం మంగళవారం పీ.హెచ్.సీ ప్రాంగణంలో జరిగినది. అనంతరం అవగాహన ర్యాలీ కూడా గ్రామంలోని పలు వీధుల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ మారుతీరావు అధ్యక్షత వహించిన సమావేశంలో ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో జ్వరాలు వ్యాప్తి చెందకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. దోమలు వ్యాపించు విధానం మరియు వ్యాప్తి గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. దోమ తెరలు వాడాలని, దోమరహిత సమాజం కోసం పాటుపడాలని, జ్వరాలు వ్యాప్తి చెందితే వెంటనే పీ.హెచ్.సీ నకు లేదా మీ ప్రాంత ఆరోగ్య సిబ్బందికి గానీ తెలియపరచాలన్నారు. జ్వర పీడితుల విషయంలో నిర్లక్ష్యం వహించకుండా, వారికి చికిత్స త్వరగా అందించాలని వైద్యాధికారి సిబ్బందిని ఆదేశించారు. తదనంతరం ఇమ్యూనైజేషన్ కార్యక్రమం మీద సిబ్బందికి వైద్యాధికారి మారుతీరావు ట్రైనింగ్ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ భాస్కరరావు, ఏ.ఎన్.ఎం లు, హెల్త్ అసిస్టెంట్లు, ఎం.ఎల్.హెచ్.పీ లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## మైనర్ బాలురకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులు చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

### అర్బన్ సీఐ రమేష్



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 20**

పట్టణంలోని మంగళవారం అర్బన్ సీఐ రమేష్ వాహనాల తనిఖీలు నిర్వహించారు ఇందులో భాగంగా కొంతమంది మైనర్ బాలురు వాహనాల నడపటం కంట బడటంతో వారిని పిలిచి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎవరైనా మైనర్ బాలురకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడుతుందని ఆయన హెచ్చరించారు. అంతే కాకుండా నెంబర్ ప్లేట్ లేని వాహనాలు సరైన పత్రాలు లేకుండా ద్విచక్రవాహనాలు కొని నడిపితే వాహనాన్ని సీజ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

# టి.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల(స్వయం ప్రతిపత్తి)

## అఖిల భారత స్థాయిలో రాణించిన టిఆర్ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థి

**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 20:**


టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బి.ఏ, విద్యార్థి కూచిపూడి గోపీచంద్, ఎన్సీఈఆర్టీ నిర్వహించిన అఖిల భారత ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్, బి.ఎడ్(ఆర్ట్స్) విభాగంలో ఆల్ ఇండియా 204వ ర్యాంకు, రాష్ట్రస్థాయిలో 7వ ర్యాంకు, రిజర్వేషన్ కేటగిరీలో 4 ర్యాంకు సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్ తెలిపారు. ఒక సామాన్య గ్రామీణ ప్రాంత కళాశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థి అఖిల భారత స్థాయిలో ఈ విధంగా రాణించటం ఎంతో గర్వించదగ్గ విషయమని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవి కుమార్ అభినందించారు. వెంటనే వెయ్యి రూపాయల నగదు పారితోషికాన్ని కూడా అందించారు.టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతి సంవత్సరం అఖిలభారత స్థాయిలోనూ, రాష్ట్రస్థాయిలోను పోటీ పరీక్షల్లో రాణించి ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల్లో సీట్లు సాధిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. గత సంవత్సరం ప్రతిష్టాకరమైన ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ హైదరాబాద్ నందు కళాశాల స్పెషల్ ఇంగ్లీష్ విద్యార్థిని, షర్ఫున్నీసా బేగం సీటు సాధించిందని, సింధుజా అనే విద్యార్థిని రీజనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ - మైసూర్ లో ఆంగ్ల విభాగంలో రాష్ట్రస్థాయిలోనే మొదటి ర్యాంకు సాధించి సీట్లు పొందారని గుర్తు చేశారు. కూచిపూడి గోపీచంద్ ను కళాశాల అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది అభినందించగా, గోపీచంద్ మాట్లాడుతూ



కళాశాలలో అధ్యాపకుల బోధన, ప్రిన్సిపాల్ గారి గైడెన్స్ తల్లిదండ్రుల ప్రోత్సాహం వలన ఈ విజయం సాధించానని, టి.ఆర్.ఆర్.ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల యొక్క సర్వతోముఖాభివృద్ధికి ఉపయోగపడే విధంగా విద్యాబోధన ఉంటుందని తెలిపారు. టిఆర్ఆర్ ప్రభుత్వ కళాశాలలో ఉన్న అధ్యాపకుల బోధనానుభవాన్ని, సౌకర్యాలను కందుకూరు పరిసర ప్రాంతాల విద్యార్థిని విద్యార్థులు వినియోగించుకోవాలని, ఈ కళాశాలలో చేరి తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా కోరారు.



# మోపాడు పోలేరమ్మ గుడిలో చోరీ



**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 20**

ఈనెల19వ తేదీన మండలంలోని మోపాడు గ్రామంలో పోలేరమ్మ తల్లి గుడిలో రాత్రి సమయంలో ఎవరూ లేని సమయంలో చోరీ జరిగినది. దాదాపుగా 35 గ్రాముల బంగారం, ఉండి పగలగొట్టి నగదును దుండగులు చోరీ చేశారు. గుడి కటకటాలకు వేసిన తాళములను పగలగొట్టి దొంగతనం చేశారు. సుమారు మూడు లక్షల విలువైన బంగారం, హుండీలో సుమారు లక్ష రూపాయలు నగదు ఉంటుందని గ్రామస్తులు చెప్తున్నారు. ఈ చోరీ ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు చేసి ఉంటారని గ్రామస్తులు భావిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు దేవాలయ ఆవరణాన్ని పరిశీలించారు. చోరీ చేసిన దొంగలను త్వరలో పట్టుకుంటామని అన్నారు.



# వివేకా హై స్కూల్ భారీ క్యాండిల్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు

## మౌనిత అత్యాచార ఘటనకు నిరసనగా ర్యాలీ









**పెన్ పవర్ పామూరు ఆగస్టు 20**

పట్టణములోని వివేకా హై స్కూల్ మరియు ఒమేగా విద్యార్థులు కలకత్తా జూనియర్ డాక్టర్ మౌనిత హత్యాచార ఘటనకు నిరసనగా మంగళవారం వందమంది విద్యార్థులతో క్యాండిల్ ర్యాలీ వివేక స్కూల్ కరస్పాండెంట్ రామిరెడ్డి, అధినేత బండి భాస్కర్, లక్ష్మయ్య , ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వివేకా స్కూల్ నుండి మమ్మీ డాడీ సెంటర్ కు వచ్చి మానవహారం వి వాంట్ జస్టిస్ అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్లోని కలకత్తాలో జూనియర్ డాక్టర్ పై హత్యా , అత్యాచారాన్ని చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని ఆమె అన్నారు. దేశంలో ప్రజల ప్రాణాలు కాపాడే మహిళా వైద్యులకు రక్షణ కరువైందన్నారు. దుర్మార్గంగా హత్య చేసిన వారిని ఆ రాష్ట్ర ప్రభుత్వం కాపాడటం సిగ్గుచేటని, దోషులను కఠినంగా శిక్షించకుండా వారికి మద్దతు తెలిపినవరికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించి వారి తల్లి తండ్రులకు చెప్పడం, దోషులను శిక్షించకుండా కాపాడే ప్రయత్నాన్ని చేయడం సిగ్గుచేటు అన్నారు. వెంటనే న్యాయ విచారణ జరిపించి దోషులకు కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నిర్భయ చట్టాలు చేసినా మహిళలపై దాడులు హత్యలు అత్యాచారాలు తగ్గలేదన్నారు. సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని న్యాయ విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కందులకు రాఖీ కట్టిన బెల్లంకొండ విజయలక్ష్మి







**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 20**

మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి కి బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత, జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి మంగళవారం నాడు రాఖీ కట్టారు రక్షాబంధన్ సందర్భాన్ని పురస్కరించుకొని ఆమె మార్కాపురంలో నీ కందుల స్వగ్రాహానికి వెళ్లి ఆయనకు రాఖీ కట్టి ఆనందపరిచారు తన సోదర సమానులైన కందుల నారాయణరెడ్డి రాజకీయంగా మరింత ఉన్నత స్థానాలకు ఎదిగి మున్ముందు మంచి రాజకీయ నాయకులుగా ప్రజలకు సేవలు చేస్తూ చిరస్థాయిగా నిలవాలని విజయలక్ష్మి ఆకాంక్షించారు అనంతరం జనసేన మార్కాపురం నియోజకవర్గ ఇన్ చార్జి ఇమ్మడి కాశీనాథ్ ఇంటికి వెళ్లి ఆయనకు కూడా విజయలక్ష్మి రాఖీ కట్టి వారి రాజకీయ భవిష్యత్తు మరింత ఉజ్వలంగా మారాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి తో పాటు ఆమె భర్త బెల్లంకొండ శ్రీనివాసరావు, కల్లూరి రవి కుమార్ రెడ్డి, యుద్ధం మహేష్ తదితరులు కూడా పాల్గొన్నారు.

# పొలంబడి పై కార్యక్రమం

**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఆగస్టు 20**

మండలం లోని జమ్మిదోర్నాల గ్రామం లో వ్యవసాయ శాఖ వారు పొలంబడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ కంది పంట లో విత్తన శుద్ధి గురించి రైతులకు ప్రయోగత్మాకంగా చూపించడం జరిగింది. విత్తనశుద్ధి 1 కేజీ కంది విత్తనాలకు 8-10 గ్రాముల ట్రయకోడర్మా విరిడే తో విత్తన శుద్ధి చేసుకొని విత్తనాలను పొలంలో వేసుకోవాలని, దీని వలన విత్తనం ద్వారా వచ్చే తెగుళ్లను మరియు ఉప్పలం తెగులు రాకుండా ఉంటుంది. కావున రైతులు తప్పకుండ ప్రతి రైతు ఈ పద్ధతిని పాటించాలని తెలిపారు. అలాగే గ్రామం లో సాగు చేసిన ప్రత్తి పొలాలను సందర్శించి తగు సూచనలు చేసారు. సాగు చేసిన ప్రతి పంట ఈ క్రాప్ పంట నమోదు చేస్తున్నట్లు తెలిపారు. పంట సాగు చేసిన ప్రతి రైతు మీ గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా ఈ పంట నమోదు చేయించుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో వి ఏ ఏ ఎం. రాజేంద్ర ప్రసాద్, గ్రామ రైతులు పాల్గొన్నారు.





## తిరివీధీ వారి సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న దారపనేని దంపతులు



**పెన్ పవర్ పామూరు ఆగస్టు 20**

కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామంలో తిరివీధి రమణయ్య ధర్మపత్ని నవ్య దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వ్రతంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ధర్మపత్ని పద్మ దంపతులు పాల్గొని రమణయ్య, నవ్యా దంపతులకు నూతన వస్త్రాలు సమర్పించి శుభాకాంక్షలు తెలిపారు. వేద పండితులు వితపు కుమారస్వామి వేద మంత్రాలతో సత్యనారాయణ స్వామి వ్రతాన్ని కనుల వేడుకగా నిర్వహించారు. గోగినేని వెంకటేశ్వర్లు, రమణమ్మ దంపతులు, ఏలూరి విజయ చంద్రబాబు, సావిత్రి దంపతులు, పచ్చావా వెంగయ్య, డాక్టర్ తిరి వీధి చెన్న కృష్ణయ్య, డాక్టర్ రమాదేవి దంపతులు, తిరి వీధి గోపాల్ దంపతులు, గడ్డం రాజేంద్ర అండ్ బ్రదర్స్, తిరివీధీ వారి కుటుంబ సభ్యులు, దారపనేని వారి కుటుంబ సభ్యులు, నూతంగి వారి కుటుంబ సభ్యులు సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు నాయుడుని కలిసిన కండ్లగుంట



**కావలి పెన్‌పవర్ ఆగస్టు 20**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమశిల డ్యాం పరిశీలనకు వచ్చిన సందర్భంగా అనంతరం రైతులతో ముఖాముఖి ప్రోగ్రాంలో పాల్గొనడానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తో కలిసి సోమశిల ప్రాజెక్టు మాజీ చైర్మన్ కండ్లగుంట మధుబాబు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు.

## పత్తి పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారిని మెర్సీ



**బేస్తవారిపేట,పెన్ పవర్ ఆగస్టు 20**

బేస్తవారిపేట మండలం లోని జెబికె పురం రైతు సేవ కేంద్రం నందు ఆహారం మరియు పోషకాహార భద్రత కార్యక్రమాన్ని బేస్తవారిపేట వ్యవసాయ అధికారిని జక్కం మెరిసి మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారినీ కిష్టాపురం గ్రామంలోని రైతుల సాగు చేసిన పత్తి పంట ను పరిశీలించారు. పత్తి పంటలో పచ్చ దోమ ఆశించడం జరిగిందని రైతులు సమగ్ర పంటల యాజమాన్యం పాటించి అధిక దిగుబడి సాధించవలసిందిగా ఆవగాహన కల్పించారు. ప్రస్తుతం పత్తిలో తీసుకోవలసిన సూచనలు తెలియ చేశారు. క్షేత్ర పర్యటన భగంగా ప్రత్తి పంటలో పచ్చ దోమ నివారణకు గమనించడం జరిగిందని దీని నివారణకు అనిహయషీడ్ 0.2-12 నీటికి ఇమరాక్లోప్రిడ్ లో నీటినీ కలిపి పిచికారి చెసినట్లు అయితే పురును నివారించవచ్చు అని తెలియచేయడం జరిగింది. అదేవిధంగా కలుపు యాజ మాన్యం పద్ధతులు పాటించాలి అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా, మండల వ్యవసాయ శధికారి గ్రామ వ్యవసాయ సహాయకులు, మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై దాడి-6గురు అరెస్ట్

### -రూ. 77 వేల నగదు సీజ్

**అమృతలూరు(భట్టిప్రోలు),పెన్ పవర్ ఆగస్టు 20:**

వేమూరు నియోజకవర్గం అమృతలూరు మండల పరిధిలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై దాడి చేసి, ఆరుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని, రూ 77 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు,రేపల్లె డీఎస్పీ మురళీకృష్ణ సూచనలతో చుండూరు సిఐ సిహెచ్.ఎల్.ఎన్ శ్రీనివాస్ పర్యవేక్షణలో అమృతలూరు ఎస్ ఐ వారి సిబ్బందితో అమృతలూరు మండలం యాడవూరు గ్రామ శివారు పోలాలోని పేకాట శిబిరం పై దాడి చేసి 6 గురుని అదుపులోని కి తీసుకొని రూ.77,230 ల నగదును సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు. నిందితులను కోర్టులో హాజరుపరచనున్నట్లు వారు పేర్కొన్నారు.



# వైద్య సేవాయోధురాలు డాక్టర్ లక్ష్మీ జలేంద్రకు ఘన సత్కారం

**బేస్తవారిపేట, పెన్ పవర్ ఆగస్టు 20**

బేస్తవారిపేట మండలంలోని గలిజెరుగుళ్ళ ప్రాథమిక వైద్యశాల లో గిద్దలూరు కు చెందిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణ రెడ్డి సంఘసేవకులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు మంగళవారం స్థానిక వైద్యురాలు ఎం లక్ష్మి జలేంద్ర ను ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అవార్డ్స్ తో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ మారుమూల అటవీ ప్రాంత లోని వైద్యశాలలో మహిళ వైద్యాలు లక్ష్మీ జలేంద్ర ని 24 గంటలు వైద్యశాలలో అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించడం చాలా గొప్ప విషయం అన్నారు. వారు చేసే వైద్య సేవలు గుర్తించి యువజన డాక్టర్ గా వారిని సత్కరించడం జరిగినది. సేవే పరమావధిగా పెట్టుకొని డాక్టర్ లక్ష్మీ జలేంద్ర కలిజల గుల గ్రామంలోనే నివాసం ఉంటూ నిరంతరం రాత్రి పగలు తేడా లేకుండా పల్లెలకు వెళ్లి సేవలందిస్తున్న డాక్టర్ ని గుర్తించి సత్కరించడం మా అదృష్టంగా భావిస్తున్నామని బి యస్ నారాయణరెడ్డి తెలిపారు. డాక్టర్ లక్ష్మీ జలేంద్ర మాట్లాడుతూ ఇంత సేవలు అందించటానికి మా స్టాఫ్ అందరి కృషి కూడా దీని వెనుక ఉందని గొప్పగా చెప్పారు. ఇక్కడ ఉన్నన్ని రోజులు నిరంతరం సేవలందిస్తామన్నారు. అలాగే ఇక్కడ ప్రాంతంలో ఇంకా అభివృద్ధి చెందాలని చెందాల్సిన అవసరం ఉందని డాక్టర్ తెలిపారు. నన్ను గుర్తించి సత్కరించిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ బి యస్ నారాయణరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. హాస్పిటల్ గుర్తుగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ హబీబ్ ఖాన్ సపోటా చెట్టు అందించి డాక్టర్ చేతుల మీదుగా నాటించారు. ఈ కార్యక్రమంలో వీరబ్రహ్మేంద్రస్వామి డిగ్రీ కాలేజ్ యజమాని కొమరోలు కె పి గురవయ్య, ఎంపీ హెచ్ ఇ ఓ ఏ రామాంజనేయులు, ఫార్మసిస్ట్ ఎల్ రాజ్యం, స్టాఫ్ నర్స్ ఎస్ కె కాసింబి, ఎం.ఎల్ హెచ్ పి స్వాతిలత, పద్మజ, మరియమ్మ, హెచ్ ఏ మధుబాబు, కాశీ విశ్వనాథం హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## డివిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం



**కావలి పెన్ పవర్ ఆగస్టు 20**

కావలి డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కంటి వైద్య శిబిరంలో సుమారు 250 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి కళ్లకు సంబంధించిన తగు సూచనలు జాగ్రత్తలు ఇచ్చారు. మరియు అవసరమైన విద్యార్థులకు కంటి అద్దాలను సూచించారు. అనంతరం కంటి వైద్యులు డాక్టర్ సందీప్ మాట్లాడుతూ ,కళ్ళు మానవ శరీర భాగాల్లో ప్రధానమైనదని వారు తెలిపారు. కాబట్టి కంటిని జాగ్రత్తగా చూసుకోవాలని వారు తెలిపారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుదీర్ నాయుడు మాట్లాడుతూ, నేటి ప్రపంచంలో సెల్ఫోన్ కళ్ళను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని తెలిపారు.

నేటి సమాజంలో చిన్న వయసులోనే కంటి చూపు మార్పులు తెలిసిన విషయమే ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థులు తమ కళ్ళను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. కంటి వైద్య నిపుణులు వారి సూచనలు సలహాలు తీసుకొని జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అలాగే పిలవంగానే కళాశాలకు విచ్చేసిన వైద్యం ఇప్పుడు డాక్టర్ సందీప్ కి మరియు ఈ క్యాంపు కార్యక్రమం ఏర్పాటు చేసిన మార్కెటింగ్ మేనేజర్ కె. రాంబాబుకు మరియు పిఆర్ఓ వెంకటేష్ కరస్పాండెంట్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## దర్శి డిఎస్పిని కలసిన దళిత సంఘాల నాయకులు



**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 20**

దర్శి డిఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన లక్ష్మీనారాయణ మంగళవారం నాడు పొదిలికి చెందిన దళిత సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు దర్శి లోని పోలీసు సబ్ డివిజనల్ కార్యాలయంలో డి.ఎస్.పి లక్ష్మీనారాయణ కలసిన దళిత సంఘాల నాయకులు ముందుగా శాలువతో సత్కరించి, పుష్ప గుచ్ఛం అందజేశారు అనంతరం దళిత సంఘాల నాయకులు డి.ఎస్.పి లక్ష్మీనారాయణ దృష్టికి దళితుల సమస్యల ను తీసుకుని వెళ్లి, వాటి గురించి చర్చించారు ఈ సందర్భంగా డివైస్ పి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తన సబ్ డివిజనల్ పరిధిలో చట్ట పరిధిలోని దళితుల సమస్యల గురించి సమగ్రంగా విచారించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు అలాగే తమ దృష్టికి వచ్చిన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల ను తక్షణమే విచారణ జరిపించి బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని డివైస్ పి లక్ష్మీనారాయణ దళిత సంఘాల నాయకులకు హామీ ఇచ్చారు డివైస్ పి లక్ష్మీనారాయణ కలసిన వారిలో దళిత సంఘాల నాయకులు వేల్పుల సురేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వేల్పుల నెహెమియా, రాష్ట్ర దళిత సేన దర్శి నియోజకవర్గ అధ్యక్షులు జి ప్రేమ్ కుమార్, వేల్పుల ఎలీషా, జి అహోరోన్, జి జాన్ మాదిగ, ఆంతోని తదితరులు ఉన్నారు.

# బీఈడీ పరీక్షల్లో భారీగా మాస్ కాఫింగ్

### బెస్తవారిపేటలో బీఈడీ పరీక్షల్లో ముగ్గురు విద్యార్థుల డిబార్

**బేస్తవారిపేట, పెన్ పవర్ ఆగస్టు 20**

మొదటి సంవత్సరం బిఈడి మొదటి సెమ్ పరీక్షలు గత సోమవారం నుండి ప్రారంభమయ్యాయి. ఈ బీడీ పరీక్షల్లో రెండవ స్థానిక కందుల ఓబుల్ రెడ్డి కళాశాలలో మంగళవారం చిల్డ్రన్ డెవలప్ మెంట్ సబ్జెక్టు పరీక్షలు రాస్తున్న ముగ్గురు విద్యార్థులను ఒంగోలు ఆంధ్ర కేసరి యూనివర్సిటీ అధికారులు డిబారు చేశారు. బెస్తవారిపేట ప్రాంతంలో దాదాపు 8 బిఈడి కళాశాలలు ఉన్నాయి. ఈ కళాశాలలో స్థానిక విద్యార్థులకు అడ్మిషన్ ఇవ్వకుండా ఒరిస్సా, బీహార్ కు చెందిన విద్యార్థినీ విద్యార్థులు ఈ ప్రాంతంలో అడ్మిషన్ మాత్రమే పొంది పరీక్షలకు మాత్రమే ఇక్కడ వ్రాయించడం గత కొంతకాలంగా ఆనవాయితీగా వస్తుంది. పరీక్షలు సమయంలోనే ఇక్కడ బీఈడీ కళాశాలలో ఉన్నట్లు ఈ ప్రాంతాలవాసులకు గుర్తుకువస్తుంది. ఇక్కడ రాస్తున్న పరీక్షా సెంటర్ల లో విద్యార్థిని విద్యార్థులు భారీ ఎత్తున మాస్ కాపీలకు జరుగుతున్నట్లు జిల్లా అధికారులకు సమాచారం అందడంతో జిల్లా యూనివర్సిటీ అధికారులు స్థానిక ఓబుల్ రెడ్డి కళాశాలలో తనికెళ్ల నిర్వహించి ముగ్గురిని డిబారు చేశారు. జిల్లా యూనివర్సిటీ అధికారులు బేస్తవారిపేట పరీక్ష కేంద్రాలు జరుగుతున్న బిఈడి పరీక్షలపై ప్రత్యేక దృష్టి సారిస్తే మాస్కాపింగ్




## ఈ పంట నమోదుతో ఎన్నో ప్రయోజనాలు




**దొనకొండ, పెన్ పవర్ ఆగస్టు 20**

మండల వ్యవసాయ అధికారి యన్.లక్ష్మి నారాయణ గుడిపాడు మరియు పెద్దనపాలెం రెవెన్యూ గ్రామాలలో జరుగుతున్న ఈ పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సంవత్సరం జియో రెఫరెన్స్ విధానంలో పొలం యొక్క అక్షాంశాలు రేఖాంశాల ఆధారంగా నమోదు చేస్తారని తెలియజేశారు. అలాగే రైతులు వాస్తవంగా సాగు చేసిన పంటలను మాత్రమే మోదు చేయాలని ఆదేశించారు. ప్రతి రైతు సేవా కేంద్రం పరిధిలో ముందుగానే తయారు చేసుకున్న ప్రణాళిక ప్రకారం రైతు సేవా కేంద్రం లో రైతులకు తెలిసేటట్లు ప్రదర్శించి నమోదు చేయాలని కోరారు. ఏ రోజు ఏ సర్వే నెంబర్లలో పంట నమోదు చేయబోతారో ఒక రోజు ముందుగానే రైతులకు తెలియజేయాలని చెప్పారు. మండల రెవెన్యూ అధికారులను కలిసి ఆయా గ్రామాల్లో ఏంతమేర సాగు భూమి ఉందో అలాగే వ్యవసాయతర పొలాలు అనగా ఇండ్ల ప్లాట్లు, బీడు భూములు, బంజరు భూముల వివరాలను ముందుగానే కనుక్కోవాలని తెలిపారు. జాయింట్ అజమాయిషీ విధానంలో అనగా గ్రామస్థాయిలో రెవెన్యూ అధికారి, వ్యవసాయ సహాయకులు, గ్రామ సర్వేయర్ ల తో కూడిన బృందాలు పంట పొలాన్ని సందర్శించి మాత్రమే పంట నమోదు చేయాలని ఆదేశించారు. ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా పక్కగా పంట నమోదు చేయాలనీ ఆదేశించారు. కౌలుకి సాగు చేస్తున్న రైతులకు అందించిన కార్డు ల ద్వారా సాగు చేస్తున్నా పంటలను నమోదు చేస్తామని తెలిపారు. గంగదేవిపల్లి,పెద్దన్నపాలెం ఇరు గ్రామాల రైతులు,రైతు సేవాకేంద్ర సిబ్బంది అరుణ దేవి, వీణా కుమారి పాల్గొన్నారు.

# వైద్యురాలు మౌనిత మృతికి కారకులను శిక్షించాలి

### యర్రగొండపాలెం ప్రెస్ క్లబ్ అసోసియేషన్ ఆద్వర్యంలో నిరసన



**స్టాఫ్ రిపోర్టర్ యర్రగొండపాలెం పెన్ పవర్ ఆగస్టు 20**

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కొల్ కత్తా ట్రైని వైద్యురాలు మౌనితను అత్యాచారం చేసి కిరాతకంగా హత్యచేయడంపై, యర్రగొండపాలెం ప్రెస్ క్లబ్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. ఈ దుశ్చర్యపై మంగళవారం నల్లబ్యాడ్జీలతో సభ్యులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక తహశీల్దారు కార్యలయం వద్ద జరిగిన కార్యక్రమంలో అధ్యక్షులు కాకర్లకొటయ్య మాట్లాడుతు ,పవిత్ర వైద్య వృత్తిలో శిక్షణ పొందుతున్న వైద్యురాలిని పాశవికంగా అత్యచారం చేసి హత్యచేయడం దారుణమని,ఇటువంటి సంఘటనను చూస్తుంటే మహిళ లోకానికి బద్రత కరువైందనే బయాందోళన కలుగుతుందని అన్నారు. గౌరవ సలహదారులు సయ్యద్ షాబీర్ హుసేన్ మాట్లాడుతు ఏడుపదులు దాటిన స్వతంత్ర భారతదేశంలో ఓ మహిళ వైద్యురాలిని నిర్లజ్జగా ,అత్యంత దారుణంగా అత్యచారం చేయడం, ఆపై వేధింపులకు గురిచేసి హత్యచేయడం దేశానికే సిగ్గుచేటని అన్నారు. ప్రభుత్వాలు ఎన్నిచట్టాలు తెచ్చిన అమలులో కఠిణశిక్షలు లేకపోవడంతో ఇటువంటి సంఘటనలకు మానవ మృగాలు పాల్పడుతున్నారని అన్నారు. చిన్నారి నుండి ముసలివారిపై కూడా అత్యచారాలు జరగడం,విధ్యార్ధినులకు రక్షణ లేకపోవడం అటవిక సమాజాన్ని తలపిస్తుందని అన్నారు. వైధ్యురాలు మౌనిత మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించి ఇటువంటి సంఘటనలు పునారవృతం కాకుండా కఠిన చట్టాలు అమలు చేయాలని కోరారు. అనంతరం వినతిపత్రాన్ని డిప్యూటి తహశీల్దారు ఉప్పలపాటి విజయబాస్కర్ కు అందజేసారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి షేక్ రియాజ్ ఉపాధ్యక్షులు షేక్ షరీఫ్ ,శేఖర్ ,కోశాధికారి పొట్టిరవికుమార్ , మీడియా ఇన్ చార్జీ ఉప్పలపాటి రమేష్ ,కృపాధానం,షమీముల్లా,నాసరయ్య,తదితరులు పాల్గోన్నారు.

# దోమ రహిత సమాజం ఆరోగ్యానికి సోపానం



**ఒంగోలు పెన్ పవర్ ఆగస్టు20**

ప్రపంచ దోమల దినోత్సావం సందర్భముగా వి.యాన్.ఆర్ పాఠశాలలో జిల్లా మలేరియా అధికారి ఆధ్వర్యములో జాతీయ కీటక జనిత వ్యాధి నియంతరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రములో జిల్లా మలేరియా అధికారి మాట్లాడుతూ ఈ సంవత్సరం వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆంధ్రప్రదేశ్ .వారి నినాదం దోమరహిత సమాజం ఆరోగ్యానికి సోపానం అను నినాదంతో కార్యక్రమం నిర్వవహించడమైనది. ఈ సందర్భముగా అనాఫిల్స్ అడ దోమ ద్వారా మలేరియా వ్యాప్తి చెందుతుందని రోనాల్డ్ రాస్ గుర్తించిన ఈ రోజును ప్రపంచ మలేరియా దినోత్సీతవంగా పాటించడం అని తెలిపారు. విద్యార్థులకు దోమలవలన సంక్రమించు వ్యాధులు మరియు వాటి నివారణ పై అవగాహనా కల్పిం చారు. జిల్లా మాస్ మీడియా అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ దోమలవలన సంక్రమించు వ్యాధులను ఫ్రైడే డ్రైడే తప్పక పాటించడం ద్వారా ప్రాథమిక స్థాయిలోనే మలేరియా,డెంగ్యూ ,చికెన్ గున్యా , ఇతర దోమలవలన సంక్రమించు వ్యాధులను నివారించవచ్చని తెలిపినారు . ఇందులో ప్రతిఒక్కరు బాధ్యతతో దోమల నివారణలో ఇతర ప్రభుత్వ సంస్థలకు సహకరించి దోమల వ్యాపితి అరికట్టాలని తెలిపారు. ఎవరికి అయినను జ్వరము చలి ఉన్నట్లు అయితే సమీపములోని పట్టణ లేదా ప్రాథమిక ఆరోగ్యకేంద్రములో తగు సత్వర వైద్యము అందుకొనవలసినదిగా తెలియచేశారు. ముఖ్యముగా దోమల అవస ప్రాంతము అయిన నీరు నిల్వ ఉన్నపాత టైర్స్ పూలకుండీలు కొబ్బరిబోండలు,పుల్ల తొట్లు , వాడి వొదిలేసిన నీళ్ల సీసాలు , మొదలగు వాటిని గుర్తించి వెంటనే వాటిని తొలగించాలని తెలిపారు. దోమతెరలు వాడటం వలన దోమకాటును నివారించవచ్చున్నారు. ఈ కార్యక్రములో ఉప మాస్ మీడియా అధికారి సరోజినీ, సబ్ యూనిట్ అధికారులు సాగర్,శ్రీనివాసులు ,వెంకారెడ్డి వి.యాన్.ఆర్ స్కూల్ హెడ్ మాస్టర్ కె.మాధవరావు , మరియు స్కూల్ సిబ్బంది వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## పశువులకు వ్యాధి నిరోధక టీకాలు





**స్టాప్ రిపోర్టర్ బాపట్ల, పెన్ పవర్ ఆగస్టు 20**

బాపట్ల జిల్లా కర్లపాలెం మండలంలోని ఏట్రవారిపాలెం, కొత్త నందాయ పాలెం గ్రామాల్లో పశువులకు గాలికుంటు మరియు బ్రూసెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. మద్దు హనుమంతరావు, గ్రామ సర్పంచ్ చీరాల. వెంకటలక్ష్మి ప్రారంభించారు. హనుమంతరావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 4-8 నెలల లోపు వయస్సు గల ఆడ దూడలకు బ్రుసెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాలు, మరియు 4 నెలలు పైబడిన ఆవులకు, గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని రైతులకు సూచించారు. ఈ టీకాల కార్యక్రమం 20-08-2024 నుంచి 18-09-2024 వరకు కొనసాగుతుందని.. కావున గ్రామాల్లో పర్యటించే పశు వైద్య సిబ్బందికి.. ప్రజలు పూర్తి సహాయ సహకారాలు అందించి అన్ని పశువులకు సామూహికంగా టీకాలు, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## త్వరలోనే స్థానిక సంస్థల సమస్యలన్నింటికీ పరిష్కారం :మాజీమంత్రి ప్రత్తిపాటి

### ప్రజలకు జవాబుదారీ తనంగా ఉండాలి...






**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 20**

ఆర్థికంగా ఉన్న సమస్యలు తొలగించడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు,జవాబుదారీతనంలో రాష్ట్ర స్థానిక సంస్థలను ముందు వరసలో నిలపడమే ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పం అన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రతిపాటి పుల్లారావు. గత వైకాపా ప్రభుత్వం దారి మళ్లించిన స్థానిక సంస్థలకు చెందిన రూ.1,452 కోట్లన ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో వాటికి విడుదల చేయడమే అందుకు నిదర్శనం అన్నారు. ఈ విధంగా పంచాయతీలు, మున్సిపాల్టీలకు నిధుల కొరత లేకుండా చూసుకునే బాధ్యత ప్రభుత్వానిది అని, వాటి సాయంతో ప్రజల అవసరాలు, సమస్యలను తీర్చాల్సిన బాధ్యత మాత్రం స్థానిక సంస్థలపైనే ఉందన్నారాయన. చిలకలూరిపేట మెయిన్ బజార్, కేబీ రోడ్డు, మార్కెట్ రోడ్డులోని మురుగు కాల్వలను ప్రత్తిపాటి పుల్లారావు పరిశీలించారు. మురుగు కాల్వల్లో వ్యర్థాలు పేరుకుపోయి నీరు రహదారిపై పారుతుందని స్థానికులు ఆయన దృష్టికి తెచ్చారు. వర్షాలు కురిసినప్పుడు మురుగు కాల్వల్లో నీరు నిలిచి చాలా అసౌకర్యంగా ఉంటుందని చెప్పారు. మురుగు కాల్వల్లో తక్షణమే వ్యర్థాలను తొలగించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. కాల్వలపై ఉన్న ఆక్రమణలను కూడా తొలగించాలని, ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మార్కెట్ సెంటర్ పరిధిలో వాహనాల పార్కింగ్ స్థలం లేక రహదారిపైనే నిలుపుతున్నారని, దాంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. ఆ సమస్యపై కూడా దృష్టి సారించి పరిష్కరించాలని సూచించారు. అధికారులంతా గత ప్రభుత్వ వాసనల్ని పూర్తిగా వదిలించుకోవాలని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్న విషయాన్ని నిరంతరం దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని సూచించారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి.

# తమ ఆక్రమణలు కాపాడుకునేందుకు

# వినూత్నమైనఆలోచనలు..

### ఆక్రమణల పై గళమెత్తారు సరే..తొలగింపుకు సహకరించండి...









**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 20**

ఆక్రమణలకు కాదేదీ అనర్హం అనే సామెతనుఆచరణలో పెట్టారు కొంతమంది పెద్దమనుషులు. వీరి ఆక్రమణలకు ప్రభుత్వ పోరంబోకు స్థలాలు మార్జిన్ లే కాదు.అర్ అండ్ బి గెస్ట్ హౌస్.ప్రభుత్వ కార్యాలయాలు విద్యుత్ ఉప కేంద్రాలు. బస్ షెల్టర్ లు. అన్నదాన సత్రల ప్రహరీ గోడలు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు పార్కులు.గార్బేజ్ స్థలాలు కూడా వదిలి పెట్టకుండా విచ్చలవిడిగా ఆక్రమించుకుని నేలకు అద్దెలకు ఇచ్చుకుని 20.30 వేల రూపాయలు అద్దెల రూపంలో సొమ్ము చేసుకుంటున్నారు. పెరిగిపోయిన ఆక్రమణల వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు పెరిగాయనిఆక్రమణలు తొలగించాలని మున్సిపల్ సమావేశాల్లో అధికారులను నిలదీసిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు విస్తృత ప్రచారం కల్పించిన సోషల్ మీడియా పులులు ఆక్రమణలకు తొలగింపులో అధికారులకు సహకరించ వలసిన బాధ్యత మరిచారా...?

**స్థానిక ఎమ్మెల్యే ఆదేశాలతో ఆక్రమణల తొలగింపు కు చర్యలు**

స్థానిక ఎమ్మెల్యే మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలతో పట్టణంలోని గత కొన్ని రోజుల నుండి మున్సిపల్ అధికారులు కాల్వల పైన ఉన్న ఆక్రమణలు తొలగించే పనిలో నిమగ్నమయ్యారు దీనికి సంబంధించి కొంతమంది తమ ఆక్రమణలు తొలగించేందుకు వీలు లేకుండా ఉండేందుకు సామ దాన దండో పాయలు ఉపయోగిస్తున్నారు.కొందరు అయితే మున్సిపల్ కాల్వల ముందు భాగం లో వేసిన సపోర్టింగ్ఎలక్ట్రికల్ స్తంభాలను ఆసరాగా చేసుకుంటుంటే మరి కొందరు చెట్లు జెండా చెట్లు.దర్గా లు, ప్రార్థన మందిరాలను వాటి ప్రహరీ గోడలను రక్షణ గోడలుగా వాడుకుంటున్నారు వీటికి వినూత్నమైన ఆలోచనలు చేసే వారు లేకపోలేదు ఆ కోవలోనేకొందరు అయితే. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ ఫోటో గ్యాలరీలు ప్రదర్శన చేస్తున్నారు .ఇంకొందరు సుమారుగా 10.12 ఏళ్ల క్రితం జాతీయ రహదారి పై నుంచి కేబీ రోడ్డు లోకి వెళ్ళే మలుపులో తమ ఆక్రమణలు కాపాడుకునేందుకు ఆనాడు అడుగు ఎత్తు గల వినాయకుని రాతి విగ్రహం పెట్టి మమ అనిపించారు. ఆ విగ్రహానికి పూజలు పునస్కరాలు చేసిన దాఖలాలు లేవు.నేడు ఆక్రమణల కథ పునర్వృతం అవడంతో మళ్ళీఅడ్డరోడ్డు సెంటర్లోనే కళ్యాణి హోటల్ ఎదురుగా ఉన్న మున్సిపాలిటీ స్థలం.తో పాటు అర్ అండ్ బి స్థలంలో ఉన్న పాత చెత్త డంపింగ్ చేసే గార్బేజి ఉండే ప్రాంతం ఆక్రమించి శుభ్రం చేసి దాని చుట్టూ బెల్టు పోసి పిల్లర్లు లేపి దానిపై ఏదో దేవుని విగ్రహం ఏర్పాటు చేసి తమ ఆక్రమణలు కాపాడుకునే ఆలోచన చేశారు దేవుని విగ్రహం ఏర్పాటు చేస్తే మంచిదే దాన్ని ఎవరు కాదన లేరు ఆలోచన మంచిదైనప్పుడు వెనకు అంత ఖాళీ స్థలం ఉన్న వదిలేసి రోడ్డుకి దగ్గర లో ప్రయాణాలకు ఆటంకం కలిగించే విధంగా నిర్మాణం చేపట్టటం పైన వారి దురాలోచన ఏమిటిచెప్పకనేతెలుస్తుంది..అక్కడ ఏదో ఒక దేవాలయం నిర్మాణంలో ఉంటేఅధికారులు తమ షాపులు జోలికి రారని కొంతమంది ద్వితీయ శ్రేణి ఉద్యోగులు ఇచ్చిన ఉచిత సలహా తో 10 ఏళ్ల క్రితం ఆలోచన చేసిన పెద్ద మనుషులు.పట్టణంలో ఆక్రమణల పర్వం ప్రారంభమైతేనేమొక్కుబడిగా అక్కడ గుడి పనులు నిర్వహిస్తున్నారు.దీనిపై మున్సిపల్.అర్ అండ్ బి. అధికారులు స్పందించి తమ ఆక్రమణలు కాపాడుకునేందుకుట్రాఫిక్ కు అంతరాయం కలిగించే ప్రమాదాలకు కారణమై మలుపుల వద్ద ప్రభుత్వ స్థలలో దురాలోచన తో నిర్మించే మందిర నిర్మాణం పై దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని అక్కడి స్థానిక పుర ప్రజలు వేడుకుంటున్నారు.

## వసతిగృహాల్లో సమస్యలు, సౌకర్యాల లేమి ఉంటే కఠిన చర్యలు

### పురుషోత్తపట్నంలో గిరిజన పాఠశాల, వసతిగృహంలో ప్రత్తిపాటి తనిఖీలు








**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 20:**

రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ వసతిగృహాల్లో సమస్యలు, సౌకర్యాల లేమి ఉన్న సంబంధిత బాధ్యుల పై కఠిన చర్యలు ఉంటాయని ప్రభుత్వ హెచ్చరికగా తెలిపారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. అనకాపల్లి హాస్టల్ ఘటన నేపథ్యంలో రాష్ట్రంలో ని మొత్తం ప్రభుత్వ, ప్రైవేటు ఆధ్వర్యంలోని హాస్టళ్లు, వసతిగృహాలు, అనాథాశ్రమాలపై నిశిత దృష్టి సారించారని ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారాయన. పురుషోత్తపట్నంలో గిరిజన సంక్షేమ పాఠశాల, వసతిగృహాన్ని మంగళవారం ప్రత్తిపాటి పుల్లారావు తనిఖీ చేశారు. విద్యార్థులను అడిగి సమస్యలు అడిగి తెలుసుకున్నాను. ఈ సందర్భంగా వసతుల కల్పనలో నిర్లక్ష్యం గురించి విద్యార్థులు ప్రత్తిపాటి ఎదుట ఏకరవు పెట్టారు. కొంతకాలంగా పలు సమస్యలతో పడుతున్న తీవ్ర ఇబ్బందుల గురించి ప్రత్తిపాటి దృష్టికి తీసుకొచ్చారు. మరుగు దొడ్ల దుస్థితి, భవనం పైకప్పు పెచ్చులూడి కిందపడుతున్నాయని, వానొస్తే నీరు కారి సతమతం అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వారి సమస్యలన్నీ సావధానంగా విన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పాఠశాల, వసతిగృహంలో సమస్యలు, వసతుల కల్పనపై గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి దృష్టికి తీసుకెళ్లారు. ఆమెతో ఫోన్ లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య చాలా తక్కువగా ఉందని, వారి సంఖ్యను పెంచడంపై దృష్టి పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు. భవిష్యత్తులో మంచి ఉన్నతస్థాయికి ఎదిగేందుకు బాగా చదువుకోవాలని సూచించారు. అంతేకాక ఇకపై క్రమం తప్పకుండా నియోజకవర్గం పరిధిలోని అన్ని వసతి గృహాలను తరచు సందర్శిస్తుంటామని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. సమస్యలు ఏం ఉన్నా ధైర్యంగా తమ దృష్టి తీసుకు రావొచ్చని, బాధ్యులపై చర్యలు ఉంటాయని అధికారులనూ హెచ్చరించారు.

## భారత భాగ్య విధాత రాజీవ్ గాంధీ...

### రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిలకలూరిపేట నియోజకవర్గ ఇన్చార్జి ఎం రాధాకృష్ణ



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 20:**

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి పిన్న వయసులోనే ప్రధాన మంత్రిగా అత్యధిక మెజారిటీతో ఎన్నికై అత్యుత్తమ పాలన అందించిన ఆదర్శ ప్రజా పాలకుడు రాజీవ్ గాంధీ అని రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎం రాధాకృష్ణ అన్నారు.మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమం చిలకలూరిపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ సెల్ కార్యదర్శి షేక్ నస్రుద్దీన్ అధ్యక్షత వహించారు కార్యక్రమ ప్రారంభంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి హాజీ షేక్ సలాం జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చే రెడ్డి శ్రీరాంరెడ్డి కిసాన్ సెల్ అధ్యక్షులు సుంకర హరిబాబు, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇంటూరి భవాని వెంకటేష్ పూలమాలలు వేసి జయంతి జేజేలు పలికారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రపంచంలో యువ సంపద అధికంగా గల దేశం భారతదేశం అని దేశ ఆర్థికాభివృద్ధి యువత భవిష్యత్తు మీద ఆధారపడి ఉందని గ్రహించి నిరుద్యోగాన్ని తరిమికొట్టాలని ఆలోచించి ఇటలీ నుండి శ్యామ్ పెట్రోడా అనే శాస్త్ర సాంకేతిక రంగ నిపుణుడుని భారతదేశానికి రప్పించి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి శ్రీకారం చుట్టడం ద్వారా లక్షలాదిమంది యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించిన భారత భాగ్య విధాత రాజీవ్ గాంధీ అని అన్నారు హాజీ సలాం మాట్లాడుతూ సంపూర్ణ గ్రామ స్వరాజ్య సాధనకు జవహర్ రోజ్గార్ యోజన పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత రాజీవునికే దక్కిందన్నారు. స్థానిక సంస్థలను సంస్కరణల ద్వారా బలోపేతం చేసిన పరిపాలనా దక్షుడు రాజీవ్ గాంధీ అని యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు భవానీ వెంకటేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి హాజీ షేక్ సలాం రాష్ట్ర కార్యదర్శి షేక్ నసురుద్దీన్ జిల్లా కాంగ్రెస్ బి.సి విభాగం అధ్యక్షుడు ఆకవరపు పూర్ణచంద్రరావు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చేరెడ్డి శ్రీరామ రెడ్డి యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇంటూరి భవాని వెంకటేష్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కారుచోల స్వప్న కుమార్ భారత విద్యార్థి సంఘం పట్టణ అధ్యక్షుడు షేక్ బాషా పట్టణ కాంగ్రెస్ లీగల్ సెల్ నాయకులు ఎప్పాల అంజిరెడ్డి,పోతుల శ్రీనివాస్ పట్టణ కాంగ్రెస్ నాయకులు సుంకర హరిబాబు, మిరియాల వెంకటరత్నం, దాసరి శ్యాం బాబు షేక్ మొహమ్మద్ రఫీ షేక్ ఖాజా బుడే, రాజా పేట శ్రీనివాస రావు రసపుత్ర రామాంజనేయ సింగ్ షేక్ సుభాని పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ పెద్దల చేతుల్లోకి పేదల భూములు

### పేదల భూముల్ని చౌకగా కొట్టేశారు -కొట్టేసిన భూముల్ని స్వాధీనం చేసుకోవాలి

### జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 20 :**

భూమి లేని పేదల జీవనోపాధికి గత ప్రభుత్వాలు పంపిణీ చేసిన అసైన్డ్ ల్యాండ్స్ ను కూడా వైసీపీ నేతలు వదలలేదని, ప్రతి అవకాశాన్ని తమకు అనుకూలంగా మార్చుకొన్న వైసీపీ నేతల నుంచి భూములను స్వాధీనం చేసుకోవాలని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి కోరారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ పేదలకు ఇచ్చిన ఎసైన్డ్ భూములను వైకాపా పెత్తందార్లు దర్జాగా దోచేశారని,. యాజమాన్య హక్కుల కల్పనపై గత వైకాపా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడానికి ముందే అమాయక పేదల నుంచి చౌకగా కొనేసి, తమ ఆధీనంలోకి తెచ్చేసుకున్నారని ఆరోపించారు. భూములు పంపిణీ చేసి ఇరవై ఏళ్లు పూర్తయిన పట్టాదారులకు ఆ భూములపై హక్కు కల్పిస్తూ గత ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ప్రభుత్వ నిర్ణయంతో 20 ఏళ్లు నిండిన అసైన్డ్ భూములను లబ్దిదారులైన ఎస్సీ,ఎస్టీ,బీసీల నుంచి వైసీపీ నేతలు కారుచౌకగా కొల్లగొట్టారని ఆరోపించారు.

**వైసీపీ నేతల భూదోపిడికి పరాకాష్ట...**

2003కు ముందు పేదలకు ప్రభుత్వం నగర/ పట్టణ శివార్లలో అందజేసిన సాగు భూములు.. ఆయా ప్రాంతాలు బాగా అభివృద్ధి చెందడంతో భారీగా రేట్లు పెరిగాయని, ఎసైన్డ్ భూముల లబ్ధిదారులకు యాజమాన్య హక్కుల కల్పనపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని వైసీపీ పెద్దలు, కొంతమంది ఉన్నతాధికారులు ముందుగానే పసిగట్టి చక్రం తిప్పారని వెల్లడించారు. . అసైన్డు భూములున్న పేద రైతులకు స్వల్ప మొత్తాన్ని అడ్వాన్సుగా ఇచ్చి, కొనుగోలు ఒప్పందాలపై సంతకాలు చేయించుకున్నారని వెల్లడించారు. సుమారు 9 లక్షల ఎకరాలను నిషిద్ధ జాబితా నుంచి తప్పించగా. ఇందులో సుమారు 20 వేల ఎకరాల భూములను వైసీపీ నేతలు తమ పేరిట, బినామీల పేరిట చకచకా రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారని ఇది వైసీపీ నేతల భూదోపిడికి పరాకాష్ట అని బాలాజిగా అభివర్ణించారు. ఇందులో వైసీపీ నేతలతో పాటు, వైసీపీ అనుకూల అధికారులు కూడా ఉన్నారని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం రావడంతో ఫ్రీహోల్డ్ వ్యవహారంలో పెద్దల పాత్ర ఉందని గ్రహించి ఆ భూముల రిజిస్ట్రేషన్లు మూడు నెలలు విత్ హోల్డ్‌లో పెట్టాలని ఆదేశించటంతో వైసీపీ పెత్తందార్ల పేర్లు బయటకు వచ్చే అవకాశం ఉందన్నారు. గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సెప్టెంబరు ఒకటి నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించనుందని, ఆ సమయంలో మరెన్ని వాస్తవాలు వెలుగు చూస్తాయని పేర్కొన్నారు. పేదల నుంచి వైసీపీ నాయకులు కొల్లగొట్టిన భూములను స్వాధీనం చేసుకొని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాలాజి కోరారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# దక్షణలో పర్యటన, వివిధ కార్యక్రమాల వంశీకృష్ణ

### ఫిషింగ్ హార్బర్ పర్యటన లో సమస్యల పరిష్కారానికి పక్కా ప్రణాళిక
### ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ -ప్రభుత్వ సహకారం తో ఫిషింగ్ హార్బర్ ఆధునికీకరణ
### ఫిషింగ్ హార్బర్ సీసీ కెమెరాలు, బోర్ వెల్, రోడ్స్, వాటర్, సెక్యూరిటీ, పారిశుధ్యం వంటి పలు సమస్యలు
### ఘన స్వాగతం పలికిన స్థానిక మత్స్యకార నేతలు, మహిళలు









**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 20**

ప్రణాళికతో అభివృద్ధి చేస్తామని, దానికి అవసరమైన నిధులు కేటాయిస్తామని దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఉదయం ఆయన ఫిషింగ్ హార్బర్, చేపల మార్కెట్ లను సందర్శించారు. స్థానిక నాయకులు, బోటు యజమానులతో మాట్లాడారు. స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు పారిశు ధ్య సమస్య, కొత్త మార్కెట్ ఏర్పాటు,చేపల స్టోరేజ్ కు ఫిషింగ్ హార్బర్ సీసీ కెమెరాలు, బోర్ వెల్, రోడ్స్, వాటర్, సెక్యూరిటీ, పారిశుధ్యం వంటి పలు సమస్యల గురించి చర్చించారు. దీనికి అవసరమైన నిధులు కేటాయిస్తామని, కేంద్ర ప్రభుత్వం సహకారంతో హార్బర్ ను పూర్తిగా ఆధునికరిస్తా మని తెలిపారు. అంతకుముందు గంగమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఎమ్మెల్యే తే పాటు స్థానిక నాయకులు పాల్గొ న్నారు. మత్సకార మహిళలు ఎమ్మెల్యే వంశీ కి హారతి పట్టి, జనసేన నినాదాలు చేశారు.కార్యక్రమంలో స్థానిక మత్స్యకార పెద్దలు, కూటమి శ్రేణులు, ఫిషరీస్ సిబ్బంది, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.కలుషిత ఆహారంతిని కే.జీ.హెచ్ లో చికిత్స పొందుతున్న చిన్నారుల ను దక్షిణ నియోజక వర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పరామర్శిం చారు. వారి ఆరోగ్య పరిస్థితులపై స్థానిక వైద్యు లతో మాట్లాడి తెలుసుకున్నారు. చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడి వారికి ధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా వంశీ కృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న 39 మంది చిన్నారుల్లో 24 మంది క్షేమంగా ఉన్నా రని 12 మందికి చికిత్స పొందు తున్నారని, 3 అత్యవసర చికిత్స పొందుతున్నారని తెలిపారు. చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కలెక్టర్ వైద్య సిబ్బంది పర్యవేక్షిస్తు న్నారు అని హర్షం వ్యక్తం చేశారు కార్యక్రమంలో కూటమి శ్రేణులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. వరల్డ్ ఫోటోగ్రఫి దినోతవం సందర్భంగా విశాఖపట్నం బీచ్ రోడ్ లో గల మ్యూజి యంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ వీక్షించారు. అనంతరం ఫోటో గ్రాఫర్స్ ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించి , వారికి శుభాకాంక్షలు తెలియజే శారు కార్యక్రమం లో మీడియా మిత్రులు, ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు. రైల్వే న్యూ కాలనీ టీ.స్.యన్ టవర్స్ వద్ద ఏర్పాటుచేసిన రీస్టార్ట్ అకాడమీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం జనసేన పార్టీ కార్యాలయంలో ప్రజల వద్ద నుంచి అర్జీలను స్వీకరించారు.

## డ్రైనేజీ క్లీనింగ్ పనులను పర్యవేక్షిస్తున్న సర్పంచ్,వైస్ ఎంపీపీ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 20**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం పెదవలస పంచాయతీ కేంద్రంలో కాలనీలో డ్రైనేజీ కాలువను స్థానిక సర్పంచ్ కృష్ణవంశీ,వైస్ ఎంపీపీ సప్ప గడ్డ ఆనంద్ దగ్గరుండి బాగు చేయించారు. మురుగునీరు నిల్వ లేకుండా డ్రైనేజీని శు భ్రపరిచించారు. ఈ కార్యక్రమంలో డిడివో సెక్రెటరీ కిట్లంగి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## టెట్ కోచింగ్ కు ఆర్థిక సహాయం అందించిన ఎన్నారై శెట్టి సతీష్ టీం...



**నాతవరం పెన్ పవర్ (ఆగస్టు 20)**

మండల కేంద్రమైన నాతవరం ఎస్సీ కాలనీ కి చెందిన కర్రీ సత్తిబాబు కొంతకాలంగా అనారోగ్యంతో మంచానికే పరిమితం కాగా, భార్య కూలీ డబ్బులతో కుటుంబం గడుస్తున్న సమయంలో డిగ్రీ వరకు చదివిన కుమార్తె ఆర్థిక కష్టాలుతో చదువుకు దూరమై ఇంటికే పరిమితం కాగా, దీనిపై నాతవరం ఎన్నారై టీం స్పందించి కూటమి ప్రభుత్వం గెలుపుతో 15000 రూపాయలు పెన్షన్ వచ్చేలా చూసి,కుమార్తె టెట్ కోచింగ్ కి విజయనగరం పంపించి, కావలసిన ఆర్థిక సహాయం మొత్తం ఎన్నారై టీం శెట్టి సతీష్,శెట్టి స్వామి నాయుడు, పారుపల్లి కిరణ్,పైల రమణ లు ఐదు నెలలకు అయ్యే ఖర్చును పూర్తిగా భరిస్తామని చెప్పారు.

## దోమలు రహిత అవగాహన ర్యాలీలు నిర్వహించిన పి.హెచ్.సి సిబ్బంది



**పరవాడ (పెన్ పవర్ )ఆగస్టు 20**

ప్రపంచ దోమల నివారణ దినోత్సవం పురస్కరించుకుని పరవాడ ఆరోగ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పరవాడ గ్రామంలో మంగళవారం అవగాహన సదస్సు ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హారిక మాట్లాడుతూ వర్షాలు కురియుట వలన నీరు పల్లపు ప్రాంతంలో నిలువ ఉంటుంది.దీని వలన దోమలు ఎక్కువగా పెరిగే అవకాశం ఉన్నదన్నారు. దోమలు కుట్టడం వలన మలేరియా, డెంగీ, చికెన్ గున్యా, ఫైలేరియా (బోదకాలు) మెదడు వాపు వ్యాధి, మొదలగునవి వస్తాయని, ఈ వ్యాధులు రాకుండా ఇంటి పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పాడైపోయిన సామాన్లు, పాత టైర్లు, పాడేసిన కొబ్బరి బోండాలు, ఎక్కువ రోజులు నీరు ఉన్న గోలలు పాత్రలు ఉండరాదని,దీనివలన దోమలు ఎక్కువగా పెరుగుతాయన్నారు. దోమల రహిత సమాజం ఆరోగ్యానికి సోపానము అని ఆమె తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జయశ్రీ కరిష్మా, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం.ఎస్.ఎస్.సాయిరాం, పి. హెచ్.ఎన్ జానకి రామన్, హెల్త్ సూపర్వైజర్స్ ఎమ్మెస్.సతీష్, పీవీ రత్నం,స్టాఫ్ నర్స్ చైతన్య, ఆప్తాల్మిక్ ఆఫీసర్ వెంకట్రావు, ఎల్.టి అన్నపూర్ణేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక అభివృద్ధికి కృషి

### కలెక్టర్ విజయ క్రిష్ణన్






**అనకాపల్లి (పెన్ పవర్) ఆగస్టు 20**

పారిశ్రామికంగా జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ రకాల పారిశ్రామికవేత్తలు, ఇండస్ట్రియల్ యూనియన్ల, అసోసియేషన్ ప్రతినిధులతో ప్రత్యేక జిల్లా ఇండస్ట్రియల్ ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, నిబంధనలను క్రమబద్ధీకరించడం, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించే లక్ష్యంతో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధి విధానం-2024-29, ఎంఎస్ఎంఈ, ఎంటర్ప్రెన్యూర్‌షిప్ పాలసీ-2024-29, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ-2024-29 రూపకల్పన ప్రక్రియ చేపట్టిందన్నారు.ఈ నేపథ్యంలో పారిశ్రామికంగా జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో అందుబాటులో ఉన్న వనరులను సద్విని చేసుకుంటూ భవిష్యత్తులో ఎటువంటి పరిశ్రమలను స్థాపిస్తే ఉపయుక్తంగా ఉంటుందో జిల్లాలోని పారిశ్రామికవేత్తలు, ఇండస్ట్రియల్ యూనియన్ల, అసోసియేషన్ ప్రతినిధులు తమ సూచనలు, సలహాలు అందించాలని కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి. దయానిధి, రెవిన్యూ డివిజనల్ అధికారి చిన్న కృష్ణ, జిల్లా పరిశ్రమ శాఖ జిఎం శ్రీధర్, జోనల్ మేనేజర్ ఏపీఐఐసీ హరి ప్రసాద్, అగ్నిమాపక శాఖ అధికారులు, జిల్లా అధికారులు, పారిశ్రామికవేత్తలు, ఇండస్ట్రియల్ యూనియన్ల అసోసియేషన్ ప్రతినిధులు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కొయ్యూరు ఎంపీడీవోగా మేరీ రోజ్

**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు 20**

కొయ్యూరు ఎంపీడీవో గా మేరీ రోజ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. సార్వత్రిక ఎన్నికలు ముందు ఇక్కడ ఎంపీడీవో గా పని చేసిన మేరీ రోజ్, ఎన్నికల ముందు ప్రభుత్వ నిబంధన ప్రకారం బదిలీ అయ్యారు. అప్పటినుంచి ఇక్కడ లాలం సీతయ్య ఎంపీడీవో గా వ్యవహరిస్తున్నారు. ఇప్పుడు మరలా మేరీ రోజ్ ఎంపీడీవో గా మండలానికి రావడంతో ఇంతవరకు ఇక్కడ బాధ్యతలు నిర్వర్తిస్తున్న లాలం సీతయ్య అనంతగిరి మండల పరిషత్ ఈఓపిఆర్డి గా నియమితులైనట్టు కార్యాలయ వర్గాలు తెలిపాయి.



## సెప్టెంబర్ 15లోగా పంట వివరాల నమోదు చెయ్యాలి

### మండల వ్యవసాయా ధికారి ఉమాదేవి



**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు 20**

ఈ ఏడాది రైతులు వేసిన వరి పంట వివరాలను సెప్టెంబర్ 15 లోగా ఆయా ప్రాంత రైతు సేవ కేంద్రాలలో విధిగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఉమాదేవి తెలిపారు. కొయ్యూరు మండలం చింతలపూడి, మంప, మరియు చీడిపాలెం గ్రామ పరిధిలో ఉన్న వరి పంట పొలాలను క్షేత్రస్థాయి లో ఉన్న పరిస్థితి ని వ్యవసాయ విఏఏ, వి హెచ్ ఏ లతో ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆయా ప్రాంత పంటలు దిగుబడి, తెగుళ్ల నివారణ పై రైతులకు పలు సూచనలు చేశారు.పంటలపై ప్రస్తుతం ఉన్న దిగుబడి పట్ల ఏయే సస్యరక్షణ చేపట్టాలనేది వివరించారు. వరి పంట వేసిన ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోనుంటే నే ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రం ద్వారా మంచి గిట్టుబాటు ధరకు అమ్మే అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు. అదే విధంగా కొయ్యూరు మండలం లో ఇప్పటి వరకు 90 శాతం వరి నాట్లు పూర్తి అయినట్టు తెలియజేశారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కై రైతు సెప్టెంబర్ 15లోగా విధిగా తమ వివరాలు నమోదు చేసుకోవాలని ఉమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమం లో వి హెచ్ ఏ సతీష్, ఉషా, రైతు సేవా కేంద్ర సిబ్బంది పలువురు రైతులుపాల్గొన్నారు.

# సుమోటో కుల దృవీకరణ సర్వేలో వాగు ఉధృతిలో సాహసం చేసిన సర్పంచ్ త్రినాథ్, సచివాలయ అధికారులు

### ప్రాణాన్ని అరచేతుల్లో పెట్టుకొని వాగు దాటిన వైనం.-ద్వీచక్ర వాహనాన్ని కావడిలో మోసి గెడ్డ దాటించినా గిరిజనులు
### వంతెన నిర్మాణం వెంటనే చేపట్టాలి -లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాథ్







**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 20**

ముంచంగిపుట్టు మండలంలో గల మారుమూల లక్ష్మీపురం పంచాయతీలో గల బిరిగుడా, జబడ, మోవుల్ పుట్టు గ్రామాలలో సుమోటో కుల దృవీకరణ సర్వే లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాథ్ ఆధ్వర్యంలో సచివాలయం అధికారులు సర్వే నిర్వహించారు. భారీ వర్షం కారణంగా గెడ్డ పొంగి ఉధృతంగా ప్రవహిస్తుండడంతో తప్పని పరిస్థితుల్లో వాగులో సాహసం చేసి ఆయా గ్రామాలను చేరుకున్నారు. ఈ సందర్భంగా పంచాయతీ సర్పంచ్ కొర్ర త్రినాథ్ మాట్లాడుతూ సుమోటో కుల ధ్రువీకరణ సర్వే చేయుటకు సచివాలయం అధికారులు వీఆర్ఓ శివ, సర్వేయర్ మఠం సురేష్ కుమార్ తో కలిసి పంచాయతీలో పలు గ్రామాల్లో సర్వేలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. వర్షాల వల్ల గెడ్డ ఉధృతికి దాటలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని ఆయా గ్రామస్తుల ప్రజల సహాయంతో గెడ్డ దాటుటకు పెద్ద సాహసమే చేయాల్సి వచ్చింది అన్నారు. అధికారుల ద్విచక్ర వాహనాలను కర్రలు కట్టి భుజాల మీద మోసుకొని అవతల ఒడ్డు నుండి తీసుకువచ్చారని, అధికారులను వాగు దాటించుటకు ఆయా గ్రామాల గిరిజనులు తీవ్ర కష్టపడ్డారని తెలిపారు. వంతేనాల నిర్మాణం చేపట్టకపోవడంతోనే ఇలాంటి దౌర్భాగ్య ప్రమాదకర పరిస్థితి నెలకొందని, ప్రభుత్వం స్పందించి వెంటనే వంతేనాల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. గెడ్డ ఉధృతికి పెద్ద సాహసమే చేసి దాటిన అధికారులకు, పంచాయతీ సర్పంచ్ త్రినాథ్ కు ఆయా గ్రామాల ప్రజలతో పాటు ముంచంగిపుట్టు మండల వాసులు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కలెక్టర్ చొరవతో ఆరుగురు విద్యార్థులు కార్పొరేట్ ఆసుపత్రులకు తరలింపు





**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగష్టు 20**
కలుషిత ఆహారం తిని అనారోగ్యం పాలైన పలువురు విద్యార్థులు వేరువేరు ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న విషయం విదితమే.సోమవారం సాయంత్రం పాడేరు జిజిహెచ్ లో చికిత్స పొందుతున్న ఎనిమిది మంది విద్యార్థులను ఆసుపత్రి సందర్శించి పరామర్శించిన కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆవేదన చెందారు.అప్పటికే నర్సీపట్నం లో చికిత్స తీసుకుంటున్న 15 మంది విద్యార్థుల పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో కెజిహెచ్ కు తరలించిన విషయం తెలుసుకున్న కలెక్టర్ మరింత ఆవేదనకు గురై రాత్రి 11.00 గంటలకు హుటాహుటిన నేరుగా కెజిహెచ్ కు వెళ్లి అక్కడ చికిత్స పొందుతున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులను పరామర్శించారు.తెల్లవారు ఝాము మూడు గంటల వరకు అక్కడే ఉండి డాక్టర్లతో చర్చించిన తరువాత అందులో ఆరుగురు పరిస్థితి సీరియస్ గా ఉందని తెలుసుకున్న కలెక్టర్ చొరవ తీసుకుని విశాఖ నగరంలో ప్రముఖ కార్పోరేట్ ఆసుపత్రులైన మెడికవర్ కు ముగ్గురుని, కిమ్స్ కు ఇద్దరినీ, రెయిన్ బో కు ఒకరిని తరలించి మెరుగైన అత్యవసర చికిత్సలు అందించాలని ఆదేశించారు. అంతటితో ఆగకుండా మంగళవారం ఉదయమే బయలుదేరి కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇద్దరినీ పరామర్శించారు.వివరాలలోకి వెళ్తే ఈ నెల 17వ తేదీన అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నంలో ఒక చర్చ్ ఫాథర్ ఏర్పాటు చేసిన పేరెంట్స్ మీట్ లో తీసుకున్న ఆహారం విషహారంగా మారి 93 మంది విద్యార్థులు అనారోగ్యం పాలైన విషయం విదితమే. అందులో ముగ్గురు విద్యార్థులు మృతి చెందగా మరో 59 మంది విద్యార్థులు వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు. నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 15మందిలో 14 మందిని కెజిహెచ్ కు తరలించారు.అదేవిధంగా ఆశ్రమంలో ఉన్న ముగ్గురు విదార్థులు మృతి చెందడం దురదృష్టమని మిగిలిన 93 మంది విద్యార్థులను వివిధ మార్గాల ద్వారా గుర్తించి వారందరి ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు ట్రాక్ చేస్తూ, అవసరం మేరకు దగ్గరలోని ఆసుపత్రులకు పంపించి చికిత్స అందించడంలో కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని విదార్థుల తల్లిదండ్రులు, సంరక్షకులు కలెక్టర్ ను అభినందించారు.ఈ అంశంలో ఎప్పటికప్పుడు వివరాలు అప్ డేట్ చేస్తూ వారి ఆరోగ్యం మెరుగుకు కృషి చేసిన జేసి డా. అభిషేక్,పిఒ వి.అభిషేక్, డిఎంహెచ్ఓ డా.జమాల్ బాషా,ఆసుపత్రుల డాక్టర్లు, ఇతర అధికారులు, సిబ్బంది అందరికీ కలెక్టర్ అభినందించారు.

## "డౌనూరు"ఆసుపత్రికి అంబులెన్స్ ఇప్పించండి మహాప్రభో....!

**"అత్యవసరం"లో అవస్థలు -రోగులకు తప్పని తిప్పలు**
**45 రోజులుగా అంబులెన్స్ లేని డౌనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం**




**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు 20**
మండలంలోని డౌనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుమారు 45 రోజులుగా అంబులెన్స్ లేకపోవడంతో అత్యవసర సమయాలలో అవస్థలు తప్పడం లేదు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు ప్రసవ సమయంలో ఆస్పత్రులకు చేర్చడానికి, అలాగే అత్యవసర చికిత్స అందించాల్సిన రోగులను గ్రామాల నుండి ఆసుపత్రికి తరలించడానికి అంబులెన్స్ లేని కారణంగా బాధితులు ఇబ్బందులు పడక తప్పడం లేదు. దీనితో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మారుమూల గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించడానికి కూడా వీలు కుదరక ఆసుపత్రి వైద్యాధికారులు, సిబ్బంది కూడా అసౌకర్యం ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే అంబులెన్స్ ను మంజూరు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## బదిలీపై సాలూరు వెళ్ళిన జీకే వీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.అప్పలనాయుడు




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 20**
అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించిన బి. అప్పలనాయుడు మంగళవారం గూడెం కొత్తవీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ విధుల నుండి రిలీవ్ అయి సాలూరు పట్టణానికి బదిలీపై వెళ్లారు. ఈయన గూడెం కొత్త వీధి మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ గా మండలంలో ఆరు నెలలు విధులు నిర్వహించినప్పటికీ, ప్రజలతో, పాత్రికేయులతో, ప్రజా ప్రతినిధులతో సత్సంబంధాలు కలిగి ఉండేవారు.సమస్యల పరిష్కారానికి,గిరిజన ప్రాంతంలో శాంతియుత వాతావరణం కొరకు కృషి చేశారు.బదిలీపై వెళ్తున్న ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ విధి నిర్వహణలో నాకు సహకరించిన గూడెం కొత్త వీధి మండల ప్రజలకు, పాత్రికేయులకు, రాజకీయ నాయకులకు ఇతర ప్రభుత్వ అధికారులకు పోలీస్ సిబ్బందికి, పోలీస్ ఉన్నతాధికారులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని తెలిపారు.

## సాగులు గ్రామానికి అంగన్వాడి బిల్డింగ్ మంజూరు చేయాలి

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 20**
అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దేవరపల్లి పంచాయితీ సాగులు గ్రామానికి అంగన్వాడీ కేంద్రాన్ని మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. అంగన్వాడీ బిల్డింగ్ లేక ఇంటి అరుగు మీదే అంగన్వాడి,ప్రీ స్కూల్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు.ఈ విషయమై ఎన్నోసార్లు అధికారులకు విన్నవించిన గ్రామానికి అంగన్వాడీ బిల్డింగ్ మంజూరు చేయకపోవడం బాధాకరమని,చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అంగన్వాడి భవనాన్ని మంజూరు చేయాలని సాగులు గ్రామస్తులు కోరుతున్నారు.




## దోమల నియంత్రణ పై అవగాహన కార్యక్రమాలు. జీ.వీ.ఎం.సీ







**విశాఖ సిటీ, పెన్ పవర్ ఆగస్టు 20**
సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా, చికెన్ గునియా మొదలైన వ్యాధు లకు కారణమైన దోమల వృద్ధిని అరికట్టేందుకు ప్రజల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని జి.వి.ఎం.సి బయా లజిస్ట్ సాంబమూర్తి పేర్కొన్నారు. మంగళవారం జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ ఆదేశా ల మేరకు ప్రపంచ దోమల దినోత్సవం సంద ర్భంగా జీవీఎంసీ, జిల్లా మలేరియా విభాగం సంయుక్తంగా జీవీఎంసీ గాంధీ విగ్రహం నుండి పాత జైల్ రోడ్డు, తదితర ప్రాంతాలలో దోమల నియంత్రణపై అవగాహన ర్యాలీని నిర్వహించ డమైనదని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జీ.వీ.ఎం.సీ బయాలజిస్ట్ మాట్లాడుతూ ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా దోమల వృద్ధిని అరికట్టేందుకు ప్రజల్లో అవగాహన కార్యక్రమా లు చేపట్టడం జరిగిందని తెలిపారు. దోమల వలన మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, మెదడువాపు మొదలైన వ్యాధులు వ్యాప్తి చెందుతాయని, వీటిని అరికట్టేందుకు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టడం జరిగిందని, ముఖ్యంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఖాళీ కొబ్బరి బండాలు, టైర్లు, సీసాలు, ఫ్రిజ్ వెనుక భాగంలో నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు చేపట్టాలని, అలాగే నీటితొట్టి, పూల కుండీలో నీరు నిల్వ లేకుండా చూడాలని ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేశామన్నారు. దోమల నియంత్రణకు కాలువలు శుభ్ర చేయడం, ఫాగింగ్, స్ప్రెయింగు వంటి కార్యక్రమాలు నిత్యం జీ.వీ.ఎం.సీ మలేరియా విభాగం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా మలేరియా అధికారి ఎం.తులసి, జిల్లా మలేరియా సిబ్బంది, జి.వి.ఎం.సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## "విషా హర"చిన్నారులకు మండల నేతలు పరామర్శ...!

***రూ. 50 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి-ఎంపీపీ బడుగు రమేష్***
***ప్రభుత్వ స్పందన అభినందనీయం-జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి***




**కొయ్యూరు పెన్ పవర్ ఆగస్టు 20**
విషాహారం తిని అస్వస్థతకు గురై, వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న మండలానికి చెందిన చిన్నారులను పలువురు మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు పరామర్శిస్తున్నారు. కోటవురట్ల మండలం కైలాసపట్నం అనాధ హాస్టల్లో సంఘటన జరిగిన తరువాత పాడేరు ఐటీడీఏ పీవో సహా పలువురు జిల్లా అధికారులు ఆసుపత్రులకు చేరుకొని చిన్నారులకు అందుతున్న చికిత్స చిరును ఆరా తీశారు. అంతేగాక మండల అధికార యంత్రాంగం ఎంపీడీవో సీతయ్య, ఏ టి డబ్ల్యూ ఓ క్రాంతి కుమార్, తాసిల్దార్ తిరుమలరావు, అలాగే పోలీస్ శాఖ, వైద్య శాఖ అధికారులు ఎవరికి వారు అప్రమత్తమై, చిన్నారులను ఏరియా ఆసుపత్రికి, కేజీహెచ్ కు తరలించడానికి తమ వంతు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బడుగు రమేష్ బాబు ఏరియా ఆసుపత్రిలోని చిన్నారులను పరామర్శించి, వారికి మరింత ఉన్నత వైద్యం అందించాలని కోరారు. అలాగే మృతి చెందిన కుటుంబీకులకు ఒక్కొక్కరికి రూ. 50 లక్షలు చొప్పున గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. జిసిసి మాజీ చైర్మన్ టిడిపి నేత ఎంవివి ప్రసాద్ చిన్నారులను పరామర్శించి, బాధిత కుటుంబీకులను ఓదార్చారు, సంఘటన అనంతరం ప్రభుత్వం యంత్రాంగం స్పందించిన తీరు అభినందనీయం అన్నారు. చిన్నారులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. జడ్పిటిసి వారా నూకరాజు రెల్లలపాలెం ( పివిటిజి ) గ్రామం వెళ్లి, మృతి చెందిన బాలిక గేమ్మెలి భవాని కుటుంబాన్ని ఓదార్చారు, ప్రభుత్వం ఎక్స్రేషియా రూ 20 లక్షలు పెంచాలని కోరారు. సామాజిక కార్యకర్త అర్జున్ రెడ్డి ఆసుపత్రుల్లోని చిన్నారులను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.

## ఆదివాసి విద్యార్థుల పట్ల అలసత్వం

***విద్యార్థుల కుటుంబానికి 25 లక్షలు ఎక్స్రేషియా ప్రభుత్వం చెల్లించాలి -ఆదివాసి గిరిజన సంఘం***



**అరకులోయ పెన్ పవర్ ఆగస్టు 20**
అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్టణం అనాథాశ్రమంలో కలుషిత ఆహారంతో నలుగురు ఆదివాసీ విద్యార్థులు మృతిచెందటం విచారకరమని,ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి జిల్లా అధ్యక్ష కార్యదర్శుడు ధర్మానపడాల్ ,పొద్దు బాలదేవ్ మంగళవారం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు, మరణించిన విద్యార్థులకు సంతాపం తెలిపారు, కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలిపారు,కలుషిత ఆహారం తీసుకొని రెండు రోజుల క్రితం 27 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతు వీరిలో నలుగురు మృతి చెందారని,ఆసుపత్రిలో తీవ్ర అస్వస్థకు గురై చికిత్స తీసుకుంటున్న వారికి మెరుగైన వైద్య సదుపాయం అందించాలని ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చేశారు, ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన దోషులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు,భవిష్యత్తులో ఇలాంటివి సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు,మరణించిన వారి కుటుంబాలకు 25 లక్షలు ఎక్స్గ్రేషియో చెల్లించాలని,కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని వైద్యం పొందుతున్న విద్యార్థులకు మెరుగున వైద్యం అందించాలని,ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేశారు.

### అత్తమామలు భర్త వేధింపులే
## వివాహిత మృతి

**చింతపల్లి ఆగస్టు 20 పెన్ పవర్**



చింతపల్లి మండల కేంద్రంలో గృహిణి అనుమానాస్పదంగా మృతి కలకలం రేపింది. మండల కేంద్రంలోని నెయ్యిల వీధిలో నివాసం ఉంటున్న కర్రీ వెంకన్న కుటుంబంలో అనుమానాస్పద కలహాల కారణంగా కోడలు భారతిని భర్త అత్తమామలు కలసి తీవ్రంగా కొట్టడంతో పాటు, ఉరిబిగించి హత్య చేశారని భారతి బంధువులు ఆరోపిస్తున్నారు. బంధువులు మాట్లాడుతూ గడచిన కొన్నేళ్లుగా భార్యాభర్తల మధ్య చిన్న చిన్న మనస్పర్థలు ఉండేవన్నారు. ఈ క్రమంలో సోమవారం రాఖీ పౌర్ణమి కారణంగా భారతి తన సోదరునికి రాఖీ కట్టేందుకు పుట్టింటికి స్వగ్రామమైన గొలుగొండ మండలం కొంగసింగి వచ్చిందని, ఈ క్రమంలో తిరుగు ప్రయాణంలో బస్సు ఎక్కిన భారతి ఇంటికి ఆలస్యంగా వచ్చింది అనే సాకుతో తీవ్రంగా కొట్టి గాయపరిచిన భర్త అత్తమామలు చంపి ఉరిబగించారని, తానే ఉరి వేసుకున్నట్లు నమ్మించే ప్రయత్నం చేశారని అనుమానం వ్యక్తం చేశారు. భర్త, అత్తమామలపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని బంధువులు తెలిపారు. ఈ విషయమై స్థానిక సిఐ రమేష్, ఎస్సై అరుణ్ కిరణ్ లు కేసు నమోదు చేసి మృతదేహాన్ని సభ పంచనామా నిమిత్తం తరలించి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

## అనారోగ్యంతో గిరిజనుడు మృతి

**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, ఆగస్టు 20**



అనారోగ్యంతో బాధపడుతున్న గిరిజనుడు వైద్యం కోసం వెళుతూ మృతి చెందారు. బాధితుడి కుటింబికులు అందించిన వివరాలమేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని మొండిగెడ్డ గ్రామానికి చెందిన కొండెముల రాధాకృష్ణ మధు మేహంతో బాధపడుతూ విశాఖ కేజీహెచ్ లో చికిత్స తీసుకుని రెండు రోజుల క్రితమే డిచార్జ్ అయ్యారు. మళ్లీ ఆయన మంగళవారం ఉదయం తీవ్ర అస్వస్థతకు గురవ్వడంతో నర్సీపట్నం నుంచి విశాఖపట్నం కేజీహెచ్ కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. ఆయన అంత్యక్రియలు బుధవారం మొండిగడ్డలో నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## మొక్కల పెంచి పర్యావరణాన్ని కాపాడండి- చింతపల్లి

***డిగ్రీ కళాశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న ప్రిన్సిపల్ డాక్టర్ విజయభారతి***

**చింతపల్లి ఆగష్టు 20 పెన్ పవర్**
మొక్కలు నాటి పర్యావరణం కాపాడడంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయభారతి అన్నారు. మంగళవారం కళాశాల ఆదరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని స్థానిక ఏపీవో తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాలలో అమ్మ అనే కార్యక్రమంలో భాగంగా ప్రతి విద్యార్థి చేత ఒక మొక్కను నాటి దానిని పెంచే బాధ్యత ఆ విద్యార్థికి అప్పగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 600 వివిధ రకాలైన మొక్కలను నాటుతున్నమన్నారు. ఈ మొక్కలను ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ ద్వారా పంపిణీ చేయడం జరిగింది అన్నారు ఈ మొక్కలను కళాశాల మైదానం అంతా నాటుతామన్నారు కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ పాత్రుడు అధ్యాపకులు రమణ, లీల పావని,రవీంద్రనాయక్ ఈశ్వరరావు జగత్ రాయ్, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

